కామగ్రంథమాల — రెండవగ్రంథము.

చంద్రరేఖా విలాపము

కీర్తిశేషుఁడైన కూచిమంచి జగ్గకవి
ప్రణీతం బైన హాస్యరస
ప్రబంధరాజము.

క॥ " ఈకృతికి సమముగాఁ గృతి
నే కవులును జెప్పఁ జాల ♦ రిది బిరుదము "

" జగ్గకవి. "

1922

చందాదారులకు మాత్రమే
పోష్టుఖర్చులుసహా
వెల రు 1—8—0.

మొదటికూర్పు

500 ప్రతులు.

ముక్కాని.

ధనార్జనార్థమును పాండిత్యప్రకటనార్థమును బహుదేశాటనము జేసి రాజసంస్థానములలో సత్కారముల నంది కీర్తిశేషుఁడైన కూచిమంచి జగ్గకవి యొకప్పుడు విజయనగరమునకుఁ జని విజయనగర సంస్థానాధిపతు లగు శ్రీపూసపాటి విజయరామరాజుగారి చెల్లెలి పెనిమిటి యగు చింతలపాటి నీలాద్రిరాజు నాశ్రయింపఁగా నాతఁడు తా నుంచుకొనిన వేశ్యను నాయికఁగా జేసి తన మీఁద ప్రబంధమును రచింపుమని కోరఁగా జగ్గకవి యందుల కియ్యకొని చంద్రరేఖా విలాస మను శృంగార కావ్యమును రచించుటయు నంతలో నాడిమళ్ళ వెంకటశాస్త్రి సంస్కృతకావ్య మొండు రచించి యిచ్చెద నని చెప్పి జగ్గకవి కావ్యమును నిరసించునటులఁ బ్రోత్సహించి నీలాద్రిరాజు మతిని మరలించుట వలన నా నీలాద్రిరాజు జగ్గకవికిఁ దగిన బహుమాన మిచ్చి సత్కరింపక తిరస్కారమును గనఁ బరచుటయు నందువలన జగ్గకవి తాను రచించిన చంద్రరేఖా విలాసమును జింపివైచి చంద్రరేఖా విలాపం బను నీహాస్యరస ప్రబంధమును రచించుటయు దటస్థమైనది. అనంతర మీజగ్గకవి హైదరాబాదునకుఁ బోయి తురక దొరల నాశ్రయించి వారికిఁ దన పాండిత్య ప్రతిభను జూపి వారి దయను సంపాదించి వారి సామంత రాజ్యమైన విజయనగరమునకుఁ బ్రభుఁడగు శ్రీ విజయరామరాజుగారి వద్దకుఁ దన గ్రంథమును నీలాద్రిరాజు సమ్ముఖంబున సభలోఁ జదివించునటుల నవాబుగారివద్దనుండి ఫర్మానా తెచ్చి యట్లొనర్చె నని జనశ్రుతి గలదు.

ఈ జగ్గకవి యిరువదిసంవత్సరములు వచ్చునంతదనుక చదువెఱుఁగక పలుగాకివలెఁ దిరుగుచుఁ గాలము గడపుచుండె ననియు, కొండరాడ వాస్తవ్యుఁడై బహుళప్రబంధకర్తయై పీఠికాపురప్రభు వగు

రావు నీలాద్రిమాధవరాయరాజ శిఖామణిచే కవిసార్వభౌమ బిరుద మంది సుప్రసిద్ధ కీర్తిగాంచిన తిమ్మకవి యాతని శగ్రజుం డగుటవలన నవిభక్త కుటుంబగౌరవమున జగ్గకవికి వివాహమాయె ననియు ననంతరము జగ్గకవి మనుగుడుపునకేఁగి యున్నపు డతని ప్రవర్తనమునుజూచి పరమశుంఠ యగు నల్లుఁడు దొరకినందులకు జగ్గకవి మామగారను తాపబడి తన మిత్రులతో "నా తొమ్మండ్రు కూఁతులను గుక్కలను జంపుకొని తిను కొయ్యలకే యిచ్చితిని" అని యనె ననియు, నందుపై జగ్గకవి మామగారి మాటలకు రోషము తెచ్చుకొని దేశాంతరగతుండై మంగళగిరి కరిగి వేంకటాచార్యులను సుప్రసిద్ధపండితుని యొద్దం జేరి యాతని నాశ్రయించి విద్యాభ్యాస మొనర్చి పది పండ్రెండేండ్లలోఁ బండితుండై యనర్గళముగా కవిత్వము చెప్పనారంభించెనని పుక్కిట పురాణముగా జెప్పికొందురేగాని కేవల మిక్కథ కల్పితమని తోఁపక మానదు. ఈకథయే నిక్కమగుచో జగ్గకవి కవిత్వము చెప్పనారంభించు నప్పటికి ముప్పదిరెండు సంవత్సరముల ప్రాయమై యుండవలెనుగదా! కూచిమంచి తిమ్మకవి తాను ముప్పది సంవత్సరముల వయస్సుననే రచింప నారంభించిన "సింహశైల మహాత్మ్యము" నం దన పెద్దతమ్ముఁడైన సింగన్నను వర్ణించిన తరువాత రెండవ తమ్ముఁడైన యీ జగ్గకవిని గూర్చి యిట్లు వ్రాసియుండెను.

క॥ అతని యనుజన్ముఁ డతులిత
మతియుతుఁడు, సమస్త రాజ ♦ మాన్యుఁడు, సుగుణా
న్వితుఁడు, సమంచిత కవితా
చతురుఁడు జగ్గప్రధాని ♦ చంద్రుఁడు తనరున్॥

క॥ భోటకలాటకిరాటవ
రాటమరాటాంగ వంగ ♦ రాజన్యసభా
ఝాటవిరాఘాటనట
చ్చాటు కవిత్వాంకుఁ డరయ ♦ జగ్గన ధరణిన్॥

సీ॥ నిరతంబు నుడి వ్రోని ♦ సిరినిర వొందియుఁ
దవుటి నిప్పటి మెక్కఁ ♦ దలపఁ డేని

సదమలాచార ప్ర ◆ శస్తి గాంచియు వర్ణ
ములు సంకరముగాఁ ◆ గలఁచఁ డేని
ఖలజనసంశిక్ష ◆ గావింపుచుండియుఁ
బళితుల నెపుడుఁ జే ◆ పట్టఁ డేని
యురుపుణ్యవర్తియ ◆ య్యును బాడబాశ్రయ
సీమ నిల్లుగను వ ◆ సింప డేని
గీ॥ యల జగన్నాయకుఁడు పాటి ◆ యనఁగ బోలు
భోగమున నిర్మలాచార ◆ మున విశిష్ట
రక్షణంబునఁ బుణ్యమా ◆ ర్గమున నరయ
గంగనామాత్య జగ్గయ ◆ ఘనునితోడ॥

ఈ పద్యములు రచియింపఁబడిన కాలమునకు జగ్గకవి కించుమించుగా నిరువదియైదు సంవత్సరముల ప్రాయమై యుండును. ఇరువదియైదు సంవత్సరముల ప్రాయమునాఁటి కన్ని దేశములు దిరిగి రాజసభలలో ప్రఖ్యాతి గాంచఁ గలుగుటకు కవి యిరువది యేండ్ల వయస్సునకు ముందే పండితుఁడయి కవనచాతురి గలవాఁడయి యుండవలెను. అందువలన జగ్గకవి యిరువది వత్సరముల ప్రాయము వచ్చు వఱకును నక్షరజ్ఞానము లేనివాఁడని చెప్పెడి మాటలు నమ్మఁదగినవి కావు. ఈ జగ్గకవి తన యన్న యగు తిమ్మకవి జీవించినంత కాలము జీవించియున్నటుల కనఁబడుచున్నది గాన ౧౭౦౦ సంవత్సర ప్రాంతము మొదలు ౧౭౫౦ వ సంవత్సరము వఱకును జీవించి యుండెనని తేలుచున్నది.

మఱియు నీజగ్గకవి చంద్రరేఖా విలాప పీఠికయందు "సీ॥ రచియించితివి" అను పద్యమునందు తాను రచించిన గ్రంథములను జేర్కొని యుండెను. అవిగాక మఱికొన్ని గ్రంథములనుగూడ రచియించి నటు లతని మనుమని మనుమఁడగు వేంకటరాయ కవి రచితమైన నీ సీసమువలనఁ దెలియుచున్నది.

సీ॥ ప్రతిభమై జానకీ ◆ పరిణయంబును నర్మ
దా పరిణయము రా ◆ ధాకథాను

ధానిధానము ద్విప • దయు సుభద్రాపరి
ణయము నుమాసంహి • తయును దండ
కములును బహుళత • కములును గీతప్ర
బంధముల్ ఖడ్గాది • బంధములును
గద్యలు రగడలు • ఘనతర మంజరుల్
బహుసువృత్తంబులు • భాసురముగఁ
గీ॥ జెప్పి శ్రీపురుషోత్తమ • క్షేత్రపతికి
శ్రీ జగన్నాయకులకు న • ర్పించిమించె
ధైర్యగాంభీర్యచాతుర్య • శౌర్యముఖస
మిద్ధగుణపాళి జగ్గక • వీంద్రమౌళి॥

ఇతఁ డిన్ని గ్రంథములను రచించినను బూర్వ ప్రబంధ మార్గమున నే త్రొక్కి యుండెను గావున సర్వసాధారణ కవిగా నెన్నఁ బడెడి వాఁడే గాని మానవవ్యవహారములను బ్రదర్శించు పాత్రలను జిత్రించుచు హృదయంగమముగా నుండి హాస్యరస ప్రబంధరాజం బనం దగు నీ చంద్రరేఖా విలాపమును రచించుటవలన నీతని యసాధారణ ప్రజ్ఞయు, నపూర్వ కల్పనాశక్తియు, నాత్మగౌరవ పురస్సర మగు పౌరుషాతిశయమును, వేయినోళ్ళ నుద్ఘాటింపఁ జాలు శాశ్వతకీర్తికిఁ గారణ మైనది.

క్షీరసముద్రము వంటి యీ గ్రంథరాజమును బూఁతులతోఁ బూరించుటవలన నీ యిరువదవ శతాబ్దమున గర్హింపఁ బడుచుండుట కేవలము కాలముయొక్క దోష మనవచ్చును.

పూర్వకాలమున బూఁతులను నిప్పటివలె దోషముగాఁ బరిగణింపక గుణముగాఁ బరిగణించి నటులఁ గానవచ్చు చున్నది. కావుననే జగ్గకవి 'బూతులన్ బూన్కిఁ' నని ప్రభువు తన్ను నుతించి నటుల వ్రాసుకొనెను. మఱియు సుప్రసిద్ధ కవులగు కాళిదాస డిండిమాదు లంతవారు సైతము సంస్కృతమునఁ దమ ప్రహసనములను బూఁతులతోఁ బూరించిరి. ప్రతాపరుద్రీయాదు లందలి హాస్యరస

లక్షణములు బూఁతులతోడనే పూరింపఁబడినవి. ఇవిగాక యాంధ్రమున—

క॥ నీతుల కేమి యొకించుక
బూఁతాడఁగ దొరకు నవ్వు పుట్టదు ధరలో
నీతులు బూఁతులు లోక
ఖ్యాతులురా కుందవరపుఁ గవి చౌడప్పా॥

క॥ పదినీతులు పదిబూఁతులు
పదిశృంగారములు గల్గు పద్యములు సభం
జదివినవాఁడే యధికుడు
గదరప్పా కుందవరపుఁ గవి చౌడప్పా॥

క॥ బూఁతని నగుదురు తమతమ
తాతలు ముత్తాత మొదలు తరతరములవా
రే తీరున బూఁతెఱిగిరి
ఖ్యాతిగ మఱి కుందవరపు కవి చౌడప్పా॥

ప్రాచీనకవులు హాస్యరసపోషణమునకు బూతులే ప్రధానములని యూహించిరో? నీతిబాహ్యప్రవర్తనముల యెడ రోఁత పుట్టించుట కవి ముఖ్యము లని యెంచిరో? రాజ్యసంక్షోభాదులవలన నీతులు చెడిన తమ కాలమునాటి జనతాస్థితిని కావ్య దర్పణములు బ్రతిఫలింపఁజేసిరో? కాని యాంగ్లమున గూడ హోమరు వర్జిట వికట కవిత్వపు పోకడ లిట్లే యుండునని బ్రౌనుదొరగారే వ్రాసిరి.

సంపూర్ణ వికట కవితా మహత్త్వమునం జేసి నిరుపమానమై యపూర్వ కల్పనాశిల్ప వైదుషీమనోహరమై ధారాళమై నీతిబోధకమైన యీహాస్యరస ప్రబంధరాజ మజ్ఞాతవాసము పాలు గాకుండ కళాపోషణమునకైనను సురక్షితముగా దాచి యుంచవలె నని మా యుద్దేశము.

మఱియు నా కాలపు బ్రాహ్మణులయొక్కయు కవులయొక్కయు నవినీతులను దెల్పుచు సాంఘిక కల్లోలములను వెలిబుచ్చుచు

సాంఘిక పరిస్థితులను విపులీకరించుచు వ్యభిచారమునం దసహ్యత
గలిగించుచు రాఁబోవు చరిత్రకారుల కుపయోగకర మగు నీకావ్యప
బ్రాఁతప్రతులు దేశమునం దంతటను బ్రబలియున్నను గొంతకాలమ
నకు నశించు నను తలంపుతో నీ కామ గ్రంథమాలలో రెండవ
గ్రంథముగా బ్రకటించి చందాదారులకు నందున ట్లొనర్చు చుం
టిమి. కావున జందాదారు లెల్లరు దీనిని భద్రపరతురని తలంచ
చున్నారము.

సంస్కృతమున గల కాళిదాస ప్రహసనమును హాస్యకళానిధి
యని మావలన బిరుదము నందిన నవీన కవివరుం డొక్క-రాంధ్రమున
ననువదించి 'లంబోదర ప్రహసన' మని నామకరణ మొనర్చి మాకుం
బంపిరి. కావున కాళిదాస కృత మగు సంస్కృత ప్రహసన మొక
ప్రక్క-ను యాంధ్రమున ననువదింపఁ బడిన "లంబోదర ప్రహసన
మొకప్రక్క-ను ముద్రించి ; యచిరకాలముననే కామగ్రంథమాల
యొక్క- మూఁడవ గ్రంథముగాఁ బ్రకటించి చందాదారుల కెల్లరకుం
బంపఁ గల మని మనవి సేయు చున్నారము.

ఇట్లు.

పుదుచ్చేరి. 10-6-22

యస్, చిన్నయ్యా
సంపాదకుడు
" కామగ్రంథమాల "

శ్రీ ర స్తు.

చంద్రరేఖా విలాపము

ప్రథమాశ్వాసము.

కంతుండు భుజంగ భూషణుఁడు భ । స్మీభూత
పంచాస్త్రుఁడ । స్త్రాకాటోప బలప్రతాప పురర ।
క్షోదక్షసంశిక్షణుం । డాకాశోజ్జ్వల కేశపాశుఁడు
త్రిశూ । లాంకుండు రుద్రుండు తా । వీఁకం
జింతలపాటి నీల నృపతిన్ । వీక్షించు నేత్రత్రయిన్॥ 1

ఉ॥ అక్షయ బాహుగర్వ మహి । షాసుర దుర్ముఖ చక్షురోల్లస
ద్రాక్షసదక్షులన్ సమర । రంగములోనఁ ద్రిశూల ధారచే
శిక్షయొనర్చి శోణిత మ । శేషము గ్రోలిన దుర్గ దుర్గుణా
ధ్యక్షుని నీలభూవిభుని । దద్దయు నిర్ధనుఁ జేయుఁ గావుతన్॥ 2

సీ॥ స్తబ్ధశబ్దగ్రహ । ద్వయుఁడు సంవేష్టితో
తాలవాలుండు । కరాళవజ్ర
కర్కశదంష్ట్రాక్రి । కచభయంకర మహా
విస్తృతవక్త్రుండు । విపులదీర్ఘ
ఘుటుతర కహాకహా । స్ఫుటచటు వికటాట్ట
హాస నిర్దళిత వే । దాంశభాండుఁ

డాలోక కాలాన • లాభీల విస్ఫుర
  న్నేత్రుండు ఖడ్గస • న్నిభనిశాత
గీ॥ నఖరుఁడు హిరణ్యకశిపు వి • నాశకుండు
  సింహగిరివర్తి యగు నర • సింహమూర్తి
  యడరు చింతలపాటి నీ • లాద్రి నృపుని
  సిరియు గర్వం బడంగంగఁ • జేయుఁగాత॥

ఉ॥ నీరదనీలవర్ణుఁడు ఘ • నీవరవాహుఁడు విద్యుదాభవి
స్ఫారజటాధరుఁడు బహు • శప్వ సమన్వితదీర్ఘ మేద్రుఁ డం
భోరుహగర్భమస్తక వి • భూషిత హాససరోజఁ డామహా
భైరవుఁడిచ్చుఁగాత నశౌ • భంబులు నీలనృపాలమౌళికిన్॥

చ॥ అనుపమవిక్రమక్రమ స • హస్రభుజార్గళ భాసమాన సా
ధవజిత సిద్ధసాధ్యసుర • దానవదక్షుఁడు దక్షశీఖం
డనుఁ డగు వీరభద్రుఁడు గ • డంకను జింతలపాటి నీలభూ
జనపతి పుంగవు న్విభవ • సారవిహీనునిగా నొనర్చుతన్

చ॥ నలువగు రక్తమాల్యవస • నంబులు డంబుగ దాల్చి కన్నులన్
జలజలభాష్పబిందువులు • జాలుకొనంగఁ జెలంగుచుండు న
క్కలుములచేడె యక్కఁ కల • కాలము నీలనృపాలు నింటిలోఁ
గలిపురుషానుషంగ యయి • గాఢ రతి న్నటియించుఁగావుతన్।

చ॥ అనుదినవక్రమార్గగతు • లై చరియించుచు వైరివర్గముల్
దనరఁ బరస్పరాత్మతను • దాలిచి మంగళుఁడు న్గుండునున్
శనియును రాహువు న్మిగుల • సమ్మతి ద్వాదశజన్మరాసులన్
గొనకొనినిల్చి నీలనృప • కుంజరుని న్నడతేర్చు రెంతయున్।

క॥ భీమకవి రామలింగని
  శ్రీమన్మథుఁ డై చెలంగు • శ్రీనాథకవిన్
  రామకవి ముఖ్యులచు బ్రో
  దామగతిం జిత్తవీథిఁ • దలంచి కడంకన్॥

వ॥ సకల దేవతా ప్రార్థనంబును సుకవి జనతాభి వందనంబున
  గావించి యే నొక్క హాస్యరస ప్రధానమగు ప్రబంధంబు సుక

నికరమనోనురాగ సంధాయకంబుగా రచియింప నుద్యోగించి
యున్న సమయంబున.

సీ॥ తన యపకీర్తి మా ♦ ద్యత్తృష్ణకోకికి
గురుతరాజాండంబు గూఁడు-గాఁగ
తనలోభగుణవినూ ♦ తన దురాలభలత
కష్టదిశల్ ప్రాఁకు ♦ లై చెలంగ
తన షండతనమను ♦ ఘనతమోవితతికి
బహుగృహంబులు శైల ♦ గృహాలు గాఁగ
తనదు వారత్వచో ♦ రునకు సంకరశర్మ
నాటకం బర్థాంజ ♦ నంబు గాఁగ

గీ॥ నవని దీపించుఁ జంద్రరే ♦ ఖాదిదాన
వారనారీ త్రికోణ సం ♦ వర్ధమాన
రసపరిప్లుత సుభగదా ♦ వ్రణకిణాంక
భూషణుండైన నీలాద్రి ♦ భూమిపుండు॥ 10

వ॥ వెండియు నఖండభూమండల మండవాయమాన మానవాధినాథ
సాధుయూథ నిర్నిరోధావరోధ సభాభవనాభ్యంతర నితాంత
వర్ణనీయ కాలకూట కాకకజ్జలఖంజరీటకంబళేంగాలకాల మార్జాల
గండోపల ఘనాఘనగంధేభ బంభరకదంబ సంభాసమానానూనాం
తదిగంతాక్రాంతాప యశోమండలుండును, సుభగుండును,
మైరావణ రావణ కుంభకర్ణ కుంభనికుంభ శుంభనిశుంభ జంభ
హిడింబప్రలంబపౌలోమ బకవత్సక బాణచాణూర ఘటోత్కచ
కాలనేమి ఖరదూషణ త్రిశిర మారీచమాలిసుమాలి మకరాక్ష
ధూమ్రాక్ష శోణితాక్ష వక్రిముఖరక్షోదక్ష సదృక్షాక్షుద్రి
నిశ్ఛిద్ర ద్రాఘిష్ఠదుర్గను దుర్గుణాఢ్యత్వుంకీను, సర్వావలక్ష
ణుండును, కిరాతగుణ గరిష్ఠుండును, దుర్మార్గప్రవీణాస్పదుండును
బ్రాహ్మణద్రవ్య భక్షణ దక్షితుండును, బాలరండా సమాకర్షణకు
తూహలుండును, నిరంతర రానంతదుర్దాంత ప్రాంత కాంతా రాంతరా
ళకరాళమార్గానర్గళ సంచరద్గవయ గోమాయు గోపుచ్ఛ కురంగ

శశ మర్కటోలూక గ్రామసూకరప్రముఖ ప్రకట మృగయా
విహార విశారదుండును, మహోన్మాదుండును, సుకవి నికురం
విద్వత్కదంబ వందిసందోహ వైణికశ్రేణికా మనోరథార్థ వ్య
కరుణా సంహరణాకారణా నిర్దయస్వాంతుడును, విగత శాంతు
డును, బహువారనారీ జనాలింగన దుర్గంధ బంధుర భగచుంబ
తాడనపీడన దంతక్షత నఖక్షతి మహిష మార్జాల మర్కట
కుక్కుట కృకుర ప్రముఖ బంధనైపుణీగుణ గరిష్టుండును, దుర్జ
శ్రేష్ఠుండును, శ్రీమచ్చింతలపాటి, వంశపారావార ఘోరజాజ్వ
ల్యమానానూన శిఖా సందోహ సందీప్త బడబానలుండును, చ
చిత్తుండును, సంగరాంగణ భీరుండును, విషయశూరుండును, నీచపా
కాధారుండును, పరమ దుర్బల దుర్భర శరీరుండును, ఆత్మీయదా
విలాసినీజన మనోధనపశ్యతోహరుండును, పతయాళుండును, నగ
నీలాద్రి రాజన్యపుంగవుం డొక్కనాఁడు. 1

సీ॥ వేఁటవేఁపులు పది ♦ వేలు మచ్చికమీఱ
మూతి నాకుచు దరిఁడ ♦ మొఱుఁగుచుండ
బొమ్మ తెప్పెట లూని ♦ క్రమ్మ రసాలాలు
జోహారనుచు వేఁట ♦ సొంపు దెలుపఁ
దురక నేస్తలు సురా ♦ పరిమళం బెసఁగంగఁ
జెవిచెంత మనవులఁ జెప్పుచుండ
రసపాక్కు లడర వా ♦ రస్త్రీలు ముంగలఁ
బాత్రై యాటంచు నృ ♦ త్యంబు సలుప
గీ॥ వినయ మెసఁగంగఁ గుంటెన ♦ పనులు సేయు
సేవకులు దాసికలు డాసి ♦ క్రేవ నిలువ
నలరు కొప్పాక గ్రామసిం ♦ హాసనమునఁ
గడఁక దళుకొత్తఁ బేరోల ♦ గమున నుండి॥ 1
మ॥ సరసాగ్రేసరుఁ గూచిమంచికుల ♦ భాస్వద్వార్ధి రాకావిధు
జిరకీర్తిన్ బహుళాంధ్ర లక్షణవిదున్ ♦ శ్రీమజ్జగన్నాథ సు

సిరకారుణ్యకటాక్షలబ్ధకవితా - ధీయుక్తునిన్ జగ్గరా
ఢ్వరనామాంకితునన్నుఁ జూచిపలికెన్ - వాల్లభ్యలీలాగతిన్॥ 13

రచియించితివి మున్ను - రసికులౌనని మెచ్చ
సురచిర జానకీ - పరిణయంబు
వచియించితివి కవి - వ్రాతము ల్పొగడంగ
ద్విపద రాధాకృష్ణ - దివ్యచరిత
ముచ్చరించితివి వి - ద్వచ్చయంబు నుతింపఁ
జాటుప్రబంధముల్ - శతకములును
వడి ఘటించితి వినిరు - వదిరెండువర్ణనల్
రాణింపఁగా సుభ - ద్రావివాహ

గీ॥ మాంధ్రలక్షణలక్ష్యంబు - లరసినావు;
భూరిరాజన్య సంపత్ప్ర - పూజితుఁడవు;
భళిర! నీభాగ్యమహిమ చె - ప్పంగదరమె?
జగ్గరాజకవీంద్ర! వా - చాఫణీంద్ర॥ 14

ఉ॥ అర్ణవమేఖలంగల మ - హాకవికోటులలోన నెంతయున్
బూర్ణుఁడ వీవు సత్కవిత - బూతులరీతుల గోరుకొండగా
వర్ణనసేయ నేరుతువు, - వాతెముఁ జుల్కఁగఁ బల్కు మూర్ఖులన్
దూర్ణమె తిట్టిచంపుదువు - ధూర్తవు, పౌరుషశాలివెంతయున్
నిర్ణయమి తెఱంగెఱింగి - నేర్పుననిన్ను బహూకరించినన్
స్వర్ణవిభూషణాంబరగ - జధ్వజచామరగోధనాశ్వదు
ర్వర్ణవిచిత్రపాత్ర బహు - రాజ్యరమారమణీయపుత్ర సం
కీర్ణసమస్తవస్తు వర - గేహ సమంచిత భోగభాగ్యముల్
కర్ణసమానదానము, న - ఖండపరాక్రమశక్తి, నిత్యదృ
క్కర్ణ కులీనవాగ్విభవ - గౌరవ, మాశ్రితబంధురక్షణో
దీర్ణకృపారసంబును, న - తిస్థిరబుద్ధి, చిరాయువున్, సుధా
వర్ణయశంబును గలిగి - వర్ధిలఁజేతువు జగ్గసత్కవీ! 15

అని యనేకప్రకారంబులం గొనియాడి యీడులేని వేడుకం జం
ద్రరేఖాభిధాన వారవారణరాజయాన యూరుప్రదేశంబున

శిరంబుమోపివరుండి క్రిందుచూచుచు నారాజాత్మజుండిట్లనియె

క॥ వేంకటశాస్త్రులు మాకు న
లంకారగ్రంథ మొకటి - లలిసురభాషన్
బంకించె నాంధ్రకావ్యం
బంకిత మొనరింపుమీవు - నట్లనె మాకున్॥ 17

క॥ అని మున్ను స్త్రప్తబంధం
బొనరింపుమటంచు జెప్పి - యుంటిమి వెస న
ట్లనె రసముగ జెప్పితి వది
గాన నిపుడు ధనంబులేదు - కొదువ లభించెన్॥ 1

సీ॥ వినుమదియెట్లన - మనుజులు నామీఁద
బిట్టుగఁ జలమూని - విజయరామ
ధరణీసుతోఁ జెప్ప - దండుగ పన్నెండు
వేలరూపాయలు - వేగఁగొనియె
నిచ్ఛాపురంబులో - నేనొక్క లంజతో
భోగించి నిద్దుర - బోవఁ జోరు
లెలమి డేరాజొచ్చి - బలువైన గుడ్డంబు
వెండిపల్లముఁ బడి - వేల్వరాల

గీ॥ సొమ్ము దొంగిలిపోయిరి - సొమ్ముపక్క
పాటిదేశంబు రాయభూ - మణుఁడు ద్రొబ్బెఁ
దప్పె భాగ్యంబు నిర్భాగ్య - దశ లభించెఁ
దవిలి సత్కృతిఁగొన పదా - ర్థంబు లేదు॥ 1

వ॥ అదియునుంగాక.

తే॥ గీ॥ సత్కృతులు మున్ను రాజు ల - సంఖ్యగాఁగ
నంది రవియెల్ల జగతి నం - దంద యణఁగె,
ఘనత జగదేకవిఖ్యాతి - గలుగదయ్యె
వ్యర్థమయ్యె, బదార్థంబు - వారిదెల్ల॥ 2

క॥ అపకీర్తియు కీర్తియు భువి
నెపుడుంబోకుండు గీర్తి - య్యేక వలయున్

విపులముగ ధనము, మాకిపు
డుపకారము గాఁగ జెప్పు - మొకకృతి సరగన్‌॥ 22

క॥ చెప్పిడుము హాస్యరసముగ
గుప్పున ముందెవరుఁ జెప్పు - కొన వినవిదిగా
నిప్పుడు నాకును నొప్పుల
కుప్పకు నీచంద్రరేఖ - కును ముద మొదవన్‌॥ 23

క॥ గంగిసుమీ మును పేరున,
భృంగిసుమీ నాట్యకలన - పేరొ్కనమునుపా
రంగిసుమీ దీనమ్మను
దెంగిసుమీ కామరతుల - దిట్టఁడనైతిన్‌॥ 24

తే॥ గీ॥ వారకన్యక యని నీవు - కేరవలదు,
దీనితో నాకు నేస్తంబు - పూనఁజేసి
కడకమై నాడిమళ్లవేం - కటమునిషి
దీనితల్లిని విషయించు - దృష్టికలఁ॥

క॥ భోగమువారందఱు వ
చ్చొచ్చి గుంభనమెసఁగ వచ్చి - చూడఁగ, నతఁడా
యాగాయతనము లో సం
యోగము గావింపఁజేసె - నొగి నిర్వ్వరకున్‌॥ 26

క॥ అతనికిఁ గూఁతు రగుటన్
జాతుర్య మెలర్ప నేర్పె - చౌశీతిగతుల్
ఖ్యాతిగ నిది నా మదికిఁ
జేతిస్సంజాతసుమని - శిఖమై నాకెఁ॥ 27

ఉ॥ దీని మొగంబుఁడంబు మతి - దీని విలంబకుచంబులందమున్
దీని ఘనోరుకాండయుగ - దీర్ఘవికీర్ణసుకేశపాశమున్
దీని మధుప్లుతాధరము - దీని మహోన్నతరోమరాజియున్
దీని సుబాహుమూలరుచి - తేల్లమనా కెదఁ బాయ వెప్పుడున్‌॥ 28

ఉ॥ సానులఁ గూడనో? మునుపు - చక్కనిచక్కనిచిక్కుముక్కుపె
న్నోఁములఁ జూడనో? కడు సము - జ్జ్వలపంకజపత్త్రవిభ్రమా

మానవిలాసపేశల మ - నోహరయోనికి సాటి సేయఁగాఁ
గానఁగరాదు వస్తువది - కన్నులఁ గట్టినయట్లు దోఁచెడిన్॥ 29
సీ॥ చంద్రబింబస్ఫూర్తిఁ - జౌకసేయఁగఁ జాలు
ముద్దుఁగారెడి నవ్వు - మోముతోడ
కలువరేకుల డాలు - గడకొత్తగాఁ జాలు
తోరంపునిడుద కం - దోయితోడ
కరటికుంభంబులఁ - బరిభవింపగఁ జాలు
కర్కశకుచయుగ్మ - కంబుతోడ
బంధుజీవములతోడ - బ్రతిఘటింపగఁజాలు
రాగసంయోగాధ - రంబుతోడ
గీ॥ సొగసు గులుకంగ నుపరతిఁ - జొక్కఁజేసి,
కొసరి నా మానసంబెల్లఁ - గొల్లలాడి,
నన్నుదాసునిగా నేలె - నన్నిగతుల
దీని వర్ణింపుమా రసో - దీర్ణముగను॥ 30
క॥ ఎన్నివిధంబుల దెంగిన
దన్నదు తిట్టదు, వరాలు - ధాన్యము సొమ్ముల్
సన్నపుఁ గోకలుఁ దెమ్మని
నన్నడుగదు, యిట్టివార - నారులుఁ గలరే? 31
క॥ భగముబిగి మొగము జిగియును
జిగురాకన్మోవికావిఁ - జెప్పఁగఁదరమా
తగ నన్నను దీనిని గడు
సొగసుగ వర్ణింపవలయు - సుకవితంసా॥ 32
వ॥ అని యత్యంతప్రేమాతిరేకంబున వేఁడిన నే నిట్లంటి. 33
సీ॥ అది పురోహితు - లైన దేజోమూర్తు
లనుగతాయులకడ - కనిపినావు
సాధు జయంతి మ - హాదేవుమాన్యంబు
లెలమి కాసాలంజ - కిచ్చినావు
రాయవరంబు మి - రాశిదారుల వెళ్ళఁ

గొట్టికొంపలఁ బసు - లట్టినావు,
ధర్మాత్ముఁడును దాత - తమ్ముఁడు నగు రాయ
విభు నిరుద్యోగిఁ గా - వించినావు

గీ॥ బోయగొల్లాములోఁగాను - బోకయుండ
వేంకటమనీషి చేత ని - రంకుశగతిఁ
గ్రితువు సేయించితివి నీకు - గృతి యొనర్ప
న్వార మగునట్లు జేతు నీ - లాద్రిరాజ॥ 34

వ॥ అనినం బ్రహ్మిష్టదుష్టహృదయుండై శిరఃకంపంబు సేయ
నేనును బరమానందకందళిత మానసారవిందుండనై వచ్చి యతనికి
వృత్తాంతంబు లీప్రకారంబునం జెప్పం బూనితి. 35

క॥ నీచాధారునకు మహా
యాచకశుకశాల్మలీంద్రు - మాకారునకున్
బ్రాచుర్యవికారునకున్
రాచినృపకులాబ్ధిగరళ - రసపారునకున్॥ 36

క॥ క్రూరునకు సాధుబాధా
చారునకు న్యోనిపాన - సరశీలునకున్
జారునకు విప్రతతిధన
చోరునకున్ బుద్ధిహీన - శుభరహితునకున్॥ 37

క॥ పరనారీ భగచుంబన
పరతంత్రున కఖిలదుష్ట - పాపాత్మునకున్
నిరుపమదుర్గుణశీలికి
ధరలో నీలాద్రిరాజ - దౌర్భాగ్యునకున్॥ 38

క॥ అతిమూఢశీలునకు సం
తతమృగయాఖేలునకును - దాసీవనితా
వితతరతిలోలునకు ఘన
పతితకుజపాలునకును - బతయాళునకున్॥ 39

క॥ దుర్భరతనుమునకు రండా
గర్భపాతనవిధాన - కౌశలకలనా

నిర్భాతాపయశునకున్
నిర్భర కలుషాత్మునకును - నిర్లజ్జునకున్॥ 40

క॥ ఆవిష్కృతచండీశ్రీభగ
దేవీపూజావిధాన - ధీసారునకున్
గేవల రణభీరునకున్
భావలయోద్ధరణఘోర - భూదారునకున్॥ 41

క॥ వారవధూసారమధూ
ద్గారివదనచుంబనక్రి - కచభవదురువ
క్రారూఢరదనునకుఁ గాం
దారాంతిసదనునకు వి - తతనిధనునకున్॥ 42

క॥ చింతలపాట్యాన్వయతత
కాంతారకుఠారునకును - ఘనతరచింతా
క్రాంతునకు నీలధరణీ
కాంతునకు న్వీతసుగుణ - గణశాంతునకున్॥ 43

వ॥ అనభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన చంద్రరేఖావిలాపం బను సత్ప్రబంధరాజంబునకు గథాక్రమం బెట్టిదనిన—

—♦ కథాప్రారంభము ♦—

వ॥ మున్ను శ్రీశివబ్రాహ్మణవర్ణాగ్రగణ్యుండగు వీరభద్రబట్టారకేంద్రునకు శ్రీమద్వైఖానసవంశోత్తంసం బగు నంబి నరసింహాచార్యవర్యుండిట్లని చెప్పం దొడంగె. 44

సీ॥ బహుళనానావిధ - పశుకళేబరచర్మ
కంకాళవాలఖు - రాంకితంబు
మస్తిష్కవల్లూర - మాంసఖాదనమోద
కంకవాయసగృధ్ర - సంకులంబు
సాంద్రక్షతబిందు - సందోహపరిమిళ
న్మక్షికాక్రిమికీట - కాక్షయంబు
పలలాశనానంద - భక్షితపరస్పర
కలహాకృతకౌలేయ - గవయశివము

సీ॥ మధురతరమదిరాపాన - మదభరాతి
ఖేలశాలికచండాల - జాలతాడ్య
మానతూర్యనినాదస - మన్వితముదు
రావనపల్లి బోయగో - ల్లాపుపల్లి॥ 45

సీ॥ బోయలును గొల్లలును నందుఁ - బొందుఁగూడి
యుండుటను బోయగొల్లమై - యూరు వెలసె
మఱియుఁ దద్గ్రామముల నొక - మాలపెద్ద
చెఱువుఁ ద్రవ్వించె జనుల - కచ్చెరువు గాఁగ॥ 46

వ॥ అంతఁగొంతికాలంబునకు. 47

క. అప్పారావున కొక కృతిఁ
జెప్ప నతం డడఁగ నందుఁ - జేరెను వినయం
బొప్పన్ వేంకటశాస్త్రిలు
గుప్పున నతఁ డాడిమళ్ళ - కులుఁ డెన్నంగన్॥ 48

గీ॥ వానిఁ బ్రార్థింప నొక పెను - పాకఁ జూప
వాసముగ నందువసియించు - వలనుమీఱఁ
గొడుకులును దాను పాఁడిచ్చు - కొలుదినుచు
నిడుములకు నోర్చి కాలంబు - గడుపుచుండి 49

క॥ నీలాద్రివిభున కాకృతి
వాలాయము నిచ్చి సిరుల - వడయఁగ వలె నం
చాలోల చిత్తమునఁ దా
నాలోచన సేయుచుండె - నాత్మజ తోడన్॥ 50

వ॥ అంత. 51

క॥ కటకపు వేంకటసానికి
విటుఁ డగుటను నూజవీడు - విడిచి యచ్చటికిన్
దటుకునఁ గూతుం దోడ్కొని
మటుమాయలు పన్నుకొనుచు - మచ్చికఁ జేరెన్॥ 52

క॥ చేరినదాని నతఁడు గని
కూరిమితో "గాఁగిలించి - కొని మక్కువనా

హారాదికంబు లిడుంచును
మారక్రీడలఁ జెలంగి - మన్నన నునిచె॥ 53

వ॥ అది యెట్టిదనిన.

సీ॥ పుట్టకాల్ సొట్టకేల్ - వట్ట్రివేలుం జెవుల్ 54
పట్టులేకట్టిట్టు - బిట్టుకదలు
మిట్టపండ్లును బును - లొట్టికన్గవయును,
బిట్టులై చుట్టులై - నిట్టనిగిడి
దట్టమై బలుకొంగ - పిట్టచట్టువలను
గొట్టంగ సమకట్టి - నట్టి తెలుపు
రెట్టింప నాదలఁ బుట్టి చెంపలమీఁద
నట్టాడు నీకల - కట్టుచుట్ట
గీ॥ తొట్టి పెదవులు దుంపర - లుట్టిపడెడు
చట్టికైన యగు నోరును - గట్టిలేక
గొట్టు మిట్టాడు బలుజను - ఘుట్టిపడెడు
రౌని గలయది వేంకట - సాని మఱియు॥ 55

సీ॥ కల్లుపెల్లుగ ద్రావి - కాఱుకూఁతలు గూయు
మాలని నైనను - మరులుకొల్పు
కాసువీసంబు - వాసిగా లంకించి
జుడిగి నెల్లాళ్ళలో - జోగిఁజేసి
యిలవెళ్ళఁగా గొట్టు - నెక్కువ తక్కువ
మాటలాడునువట్టి - బూటకములు
వేంకటశాస్త్రిల - వేశ్య నెవ్వరితోడ
నవ్వాదంచును జనుల్ - నమ్మఁదిరుగు
గీ॥ కూఁతునకు నెవ్వనిం దెచ్చు - కొమరుకన్నె
పాయ మిప్పించి యేరీతిఁ - బ్రబలునట్లు
చేసెదవో యంచుఁ జెవిలోనఁ జెప్పుచుండు
శాస్త్రిగారికి వేంకట - సాని యెపుడు॥ 56

క॥ ఈసరణిఁ దెలుప నాతం
డా సానిం జూచి పలికె - నలివేణి! మదిన్
వేసరక తాళి యుండుము
నీ సుతకున్ గూర్మిఁ గూర్తు - నీలాద్రినృపున్॥ 57

క॥ నా కృతికన్యకకును గన
దాకృతి యీకన్యకకును - నతనిం బతిగా
నీకొనఁ జేసిన ఘనకున్
జేకుఱు భాగ్యం బటంచు - జెప్పిరయమునన్॥ 58

ఉ॥ యాగము పేరు జెప్పికొని - యర్థము భూప్రజ వేఁడి తెచ్చినన్
భోగము సేయవచ్చు నిజ - పుత్త్రిసహోదరదారబంధుసం
యోగము గాఁగ నంచుమది - నూహయొనర్చి, యఖండఖండమా
యాగుణదూషి తాత్మఁడయి - యచ్చోటువెల్వడియెల్లభూములన్

క॥ నీచత్వమునకు రోయక
చూచిన నరులెల్ల వేఁడి - సుడివడక కడున్
యాచనఁ జేసి పదార్థము
గోచరముగ సంగ్రహించు - కొని వచ్చి వెసన్॥ 60

ఆ॥ వె॥ మాలవాని చెలువు - మఱుపునఁ బందిళ్లు
సాలలును ఘటించి - సంభ్రమమున
యాజకులును పెద్ద - లైన విప్రులఁ గూర్చి
దీక్షఁ బూని నిజస - తియును దాను!

ఆ॥ వె॥ కడఁక దక్షిణాగ్ని - గార్హపత్యాహవ
నీయవహ్నులందు - నిలిపి మంచి
మేఁక పోతుగముల - మెదలకుండ వధించి
వెరవు మీఱ నందు - వేల్చుచుండి 62

ఆ॥ వె॥ ముఖముఁ జూడవచ్చు - మనుజుల కిల్బిషి
గాఁగ నన్న మిడఁడు, - గదుముడనుచు
కొడుకుతోడఁ దనదు - కూఁతుమగనితోడఁ
జెప్పువారు లోభ - చిత్తులగుచు॥ 63

క॥ కొండలఁ గొంకింత కూడిడి
కొండలకుం గూర లొసఁగి - కొండల కిడకే
దండన సేయుచు గెంటుచుఁ
గొండలఁ దిట్టుచును వెళ్ళఁ - గొట్టుచుఁ గడఁకన్॥ 6

సీ॥ పుడమితేం డ్లంపిన - గుడదధి హైయంగ
వీనముల్ లోనిండ్ల - లోన డాఁచి
కరణంబు లంపిన - కంద పెండలములు
పదిలంబుగా నేలఁ - బాఁతి వైచి
బ్రాహ్మణు ల్దెచ్చిన - బహువిధ ఫలములు
లోలోన దనదు చు - ట్టాల కిచ్చి
కోమట్లు దెచ్చిన - గురుతర వస్తువుల్
మెల్ల మెల్లనఁ దారె - మ్రింగి వైచి

గీ॥ పప్పులో నుప్పు మిక్కిలి - పాఱఁజల్లి
నేతిలో నాముదమ్మును - నిండ నింపి
పులుసులో గంజి మిక్కిలి - కలియబోసి
భక్ష్యములలోన మిరియంపుఁ - బదదు గలిపి॥ 6

తే॥ గీ॥ మంచి బూరెలు పౌణకల ; మాటు వెట్టి
పిండిబూరె లొక్కొక్క ముక్క - పెద్దవారి
విస్తరులలోనఁ బాఱంగ - విసరి వైచి
కసఁగొట్టిన విప్రు లాఁ - కటను లేచి॥ 6

క॥ శపియించుచు నెండలచేఁ
దపియించుచు నేఁటి కేమి - తాళు డటంచున్
జపలస్వాంతుం డీతడు
కపటపు యజ్ఞంబు సేయఁ గడగె నటంచున్॥ 67

క॥ చప్పట్లు చఱచుకొంచును
ముప్పుం నితఁ డేల క్రతువు - మొనసి యొనర్చెన్
మొప్పె తనంబున? సర్వము
గుప్పెన సకపటవృత్తి - గూర్చె నటంచున్॥ 68

తే॥ గీ॥ జవ్వనంబున వేంకటసాని యధర
మధువు గ్రోలిన రోత వో - మది దలంచి
వృద్ధదశ సోమపాన మి - వ్విధి నొనర్చె
గాని స్వర్గాపవర్గేచ్ఛ - గాదు సుండు॥ 69

తే॥ గీ॥ అనుచు జను తెల్ల నిబ్బంగి - నాడు చుండి
రంత వేంకటశాస్త్రి యా - గాయతనము
ప్రకటముగ జూడ జింతల - పాటి నీల
శరవరగ్రామణి మనంబు- నం దలంచి॥ 70

క॥ భోగము ఖిడిమేళంబులు
భాగవతులు వేటకాండ్రు - భుమకచయంబుల్
మూగి తన వెంట గొలువగ
వేగంబున దరలి యట బ్ర - వేశంబయ్యెన్॥ 71

వ॥ ఇట్లు ప్రవేశించి యవ్విప్రపుంగవు దర్శించి యుదుగర లోసంగి శాలాసమీపంబునం బటకుటీరాభ్యంతరంబున నిలిచి తదీయ క్రతుమంత్రతంత్రప్రయోగ ప్రధానవిధానంబు లాలోకించి హాళిం గను చుండె; నయ్యవసరంబున. 72

సీ॥ విషలోపలి పుచ్ఛ - విత్తులగతి గవ్వ
గల గొగ్గిపండ్ల సిం - గార మడర
నిప్పుగల్గిన పేడ - కుప్పలో బురుపుల
చొప్పున గొప్పున -సుమము లమర
కప్పుచిప్పల బొల్సు - కండలూడెడి రీతి
జీకు కన్నుల బుసు - లేపు మీఱ
నూతి చెంగట వ్రేలు - నుసుతంబకాయల
సరణి బొక్కిలి దండ - చన్నులొప్ప
గీ॥ గడ్డిబొడ్డివ లెను మేను - గానిపింప
బారకట్టల తెఱగున - బాహులలర
జనకయాగంబు జూడవ - చ్చెను త్రికోణ
సాంద్రతరరోమరేఖ యా - చంద్రరేఖ॥ 73

క॥ ఇటువలె నచటికి వచ్చెదు
విటకంటికిఁ జూచి చిత్ర - విభ్రమ మొదవన్
దటుకున నీలన్నృపతి వ్రా
త్పుటమున సోలుచును దానిఁ- బొగడఁ దొడంగెన్॥ 74

క॥ జడకుచ్చును మెడ హెచ్చును
నడగచ్చును బొచ్చుపెఱిగి - వలుపగు మేనున్
నిడుద లగు తొడల బెడఁగున్
గడు వలమగు నడుముఁ గలుగు - కలికిది భళిరా॥ 75

క॥ నిక్కు- పొగపికుత గరా
ముక్కు; మొగం బెన్నఁ గోతి - ముఖమున కెనయౌ
బొక్కిలి మొలలో తగు భళి
యక్క-జపుం నూనెసిద్దె - తొరకుచంబుల్॥ 76

తే॥ గీ॥ మోవి పీయూష ము రును - గేవలముగ
గవ్వదళసరి పండ్లవా! కలికిమేని
మృదువు కొరింతకంపలఁ గదుమఁ జాలు;
చెక్కులలరారు లొహాపు - నక్కలార॥ 77

ఆ॥ వె॥ చూపు కాకిచూపు - నేప్పారుకన్నులు
పిల్లికనులఁ గదుమ - నుల్లసిల్లు;
స్వరము గార్ధభమును - బరిహాసింపగజాలు;
మదనసదన మెల్ల - మంగలంబు॥ 78

క॥ ఈనీటు సాని నెచ్చటఁ
గానముగదమున్న నేఁడు - గట్టిగ దీనిన్
బొనీక రతి గలంపక
యేనేక్రియుఁ దాళువాడ - నిక నిచ్చోటన్॥ 79

క॥ భమకికపిచటకగార్ధభ
వృషభాదిక బంధగతుల - వేమఱుదీర్చి
విషయి పక నేలాగున
విషమశరుశరాళి బాధ - వీడునె నాకున్॥ 80

సీ॥ బాలరండలఁ బడి - వేల మరుల్గొల్పి
కోర్కెదీరఁగ మున్ను - గూడినాఁడ
మగవాండ్రఁ బెక్కండ్ర - మచ్చికలొనర్చి
కొంచక రతులఁ జొ - క్కించినాఁడ
దాసికాజనులకుఁ - గానుకీనం బీక
వెసఁ గొల్లవంపులు - వెట్టినాఁడ
సానిభోగమువాండ్రఁ - జనవుబల్మినిబట్టి
పలుమాఱు రతికేళి - గలసినాఁడ

గీ॥ కాని యీ సోయగమును నీ - కలికి మీఁది
ప్రేమమును వెఱచోట ల - భింపలేదు
మరుని మాయా వికారమో! - మగువమచ్చు
మందుచల్లెనో; నామది - మందగించె॥ 81

క॥ ఈ మా పీ యింతిని నా,
కామాతురత మెల్లఁ దీఱ - గాఢతరమహా
సోమాయత ఖరబంధో
ద్దామత మెఱయంగ దెంగె - దను వలపాఱన్ 82

శా॥ పుణ్యం బేదిన నేదనీ, జనులు గుం - పుల్గూడి కాదంచు గా
ర్పణ్యప్రక్రియఁ దెల్పినం దెలుపనీ - రాజుల్మహాదుర్గుణా
గణ్యుండంచును బల్కినం బలుకనీ, - కౌతూహలం బొప్ప నీ
పణ్యస్త్రీమధురాధరోదితసుధా - పానంబు గావించెన్॥ 83

ఉ॥ చెక్కిలినొక్కి ముద్దుఁ గొని, - చిక్కని చక్కని గుబ్బచన్నులం
దొక్కట గోరులుంచి, జిగి - యూరువు లటంచు, గోర్కెదీరగాఁ
గుక్కుటబంధవైఖరులఁ - గూడిన గాక మనోజధాటిచే
నిక్కడనిల్వగాఁ దరమె - యించుకయైన? చెఱిమాట లేటికిన్॥

క॥ అని యనివారితమోహము,
మనమునఁ బెనఁగొనఁగ నతఁడు - మఱిమఱి చూడ్కి
వనితయు నాతనిఁ దప్పక
కనుగొని యనురాగ మొదవఁ - గడఁకనుతించెన్॥ 58

సీ॥ పరువంపు బాయంపు - దురకబిగ్గని రీతి
మట్టుమీఱఁగ బాగ జుట్టినాడు
కులుకు జవ్వనపు బ - ల్గుజరాతి పావని
వీలుగా బ్రోగులు - వెట్టినాడు
ఆకుభాగవతుని - జాడ గడ్డము మీఱి
నున్నగా గొఱిగించు - కొన్నవాడు
డుబుడక్క-కొమరుఁడు - డుంక నిజారును
బుడమి జేరెడి నగ - ల్దొడిగినాడు
గీ॥ ముసుగులో బడ్డ మహిమంబు - మూడ్క మేన
నందముగ మంచిగంద మ - లందినాడు;
భళిర! యీ నీలనృపతితో - గలయ గలుగు
బాలికామణి దేకదా - భాగ్య మరయ॥ 86
క॥ ఖరఘృణి సదృశ తేజుడు,
పరమాత్మజతుల్యరూప - శాలి సుభగభా
సురవదనుడు, హారిసన్నిభ
గురుతరగుణు డిట్టి రాచ - కొమరుడు గలడే? 87
ఆ॥ వె॥ గుహ్యకేశతుల్య — గురువైభవుండు, పీ
నోరుశాలి, సమర - భీరు, దుర్వి
జనుల నములుబుద్ధి - జనువాఁ డితని దేఱి
వాసుదేవు డెట్లు - చేసె నొక్కొ॥ 88
క॥ ఆ వాలుఁగన్ను లందము
పీవరభుజదండములును - బృథుగండములున్
గేవల శోభాతను డీ
భూవరు డర్మిలిని నాకు - బాజు గగు నొక్కొ?॥ 89
సీ॥ బూరుగుపెను మ్రాను - ఖాడవు, గానుగఱోటి
వలయు దేహము, దాక - వాటి నోరు
పెనుగసపుం బొల్లి — పెదవులు, వలమైన
బుజ్జముక్కును, గ్రొత్త - బోడిగడ్డ,

మల జ్యేష్ఠ కిరవగు - వెళుపుమొగంబును,
బొడకంత తలకాయ, - కుడితిగూనఁ
బోలెడు బొజ్జయుఁ - బొలసు గన్నులు, లావు
నడుము, రా పాడెడు - నడుగులౌర!

గీ॥ పెద్దయేనుఁగుకా లంత - కద్దు శిశ్న
మిట్టి సౌందర్యనిధి భువిఁ - బుట్టఁ జేసి
నట్టి తామరపట్టి నే - ర్పరయ దరమె
చాలఁ జదివిన వేంకట - శాస్త్రికైన 90

క॥ నా పూర్వపుణ్యఫలమున
నీ పురుషునితోడ నేస్త - మెనసిన గూర్మిన్
రే పిచ్చెద మా పిచ్చెదఁ
గాపట్యము లేని నిండు - కౌఁగి లితనిన్॥ 91

చ॥ జడ కటిసీమ దూల, సిడు - జన్నులు జొమ్మున వ్రేల గొప్పు వె
న్నడరుచుఁ జిందులాడ, బురు - షాయితబంధకళాప్రవీణతన్
జెడుగుడు లాడి వీని ఘన - శిశ్నపటుత్వమహత్వ మెన్నుచున్
విడువక హీనిఁ గూడి మది - వెఱ్ఱి దగుల్కొన జేయుచున్నదో? 92

సీ॥ కూఁతుబుడమ, మల్ల - మాతంగియాకును
మూత్రంబుతోనూరి - ముద్దఁజేసి
వచ్చిపసుపుతోడ - బాగుగామర్దించి
నూనెతోడను గూర్చి - మేననలుగు
వెట్టిన, నుమ్మెత్తవిత్తులు గుండెత
ల్లడపాకు పసరు ను - ల్లాసమునను
గాల్మడిగలిసి పో - కలు దానిలోపల
నానించి యెండించి - లోని కిముడ

గీ॥ వీడియమ్ముతోఁ బెట్టిన - విడువ కితఁడు
ఖంటు తెఱఁగున నావెను - వెంటఁ దిరుగు
నట్లు సేయగ నతఁడెన్న - డబ్బ నొక్కొ-
మెల్లమెల్లన గలధనం - బెల్ల దొబ్బ॥ 93

క॥ కొందఱు మలయు క్రముగా
మం దిడుదురు మరులుకొనఁగ - మావార సతుల్
మందతఁ జెందును విటుఁ డటు
నిందగదా యటుల సేయ - నృపవర్యునకున్॥ 94

క॥ ఏలాగు మాట లాడుదు?
నేలాగున మరులుకొలిపి - యెలయింతును? నే
నేలాగు లోలుఁజేయుదు
నేలాగునఁ గలుగు విత్త - మెల్ల హరింతున్॥ 95

క॥ అని చాల జాలి నొందుచుఁ
జనుగుబ్బల పైట జార్చి - చక్కఁగ నొత్తున్
మొనవాఁడిచూపుఁ జూచును
బెనుకొప్పటు జాఱఁ జేసి - బిఱబిఱ ముద్దుచున్॥ 96

తే॥ గీ॥ ఆవద్రావిన పసర మ - ట్టది మెలఁగఁ
జూచినీలాద్రి భూపతి - సొమ్మసిల్లి
మెల్లమెల్లన తెలివొంది - కల్లుద్రావి
పరవశత నొందు చండాలు - పగిది దోఁచి 97

సీ॥ వలఁబడ్డ మీను కై - వడి, నిప్పుఁ ద్రొక్కిన
కోఁతి భాతిని, వెఱ్ఱి - గొన్న కుక్క
పద్ధతి, గుడితిలోఁ - బడిన మూషిక మట్లు
శ్లేష్మంబులో నీఁగ - లీల, సన్ని
పాతి చందంబున, - వాతంపు గొడ్డు వి
ధంబున, లాహిరీ - దశమున మిగుల
దినిన పాశ్చాత్యుని - తీరున, నురివడ్డ
పక్షి కైవడి, బెను - పాము పగిది,

గీ॥ భూతమూనిన మనుజుని - పోల్కి, బెట్టు
మందు మెసవిన మానవు - మాడ్కి, దేహ
మెఱుఁగ కెంతయుఁ గళవళం - బెసఁగ దాని
పైఁ దలంపిడి కన్నుమో - డ్పక యతండు॥ 9

క॥ తలనొప్పియుఁ దాపజ్వర
మలసటయును మిగులఁ బాడమ - నసురసు రనుచున్
నిలువంగ బలము చాలక
తలిమముపై వ్రాలి దానిఁ - దలఁచుచు నుండెన్॥ 99

క॥ అని వంబి నారసింహుం
డను వొప్పఁగ నిట్టుచెప్ప - నాతంబళి వీ
రన యావలికథ లెస్సఁగ
వినయంబునఁ జెప్పుమనుచు - వెస వేఁడుటయున్॥ 100

ఉ॥ నీచచరిత్ర! వారరమ - ణీభగరుక్తతగాత్ర! నిత్యదు
ర్యాచకమిత్ర! సజ్జన - పదార్థ పరిగ్రహణైకసూత్ర! దు
ష్టాచపిచంగనేత్ర! నృపకర్త్మ మహాలతికాలవిత్ర! శ్రీ
రాచినృపాలగోత్రవన - రాశికనద్బడబాగ్ని హోత్రమా॥

భుజంగప్రయాతము.

దురాలాపదుర్ఘోష - దుర్మార్గవర్తీ!
ధరామండలఖ్యాత - ధౌర్త్యాపకీర్తీ!
పరస్త్రీరతాసక్త - భావప్రపూర్తీ!
స్థిరాయుస్ధిరాజాత - దీర్ఘోగ్రమూర్తీ!॥

—॥ గద్యము ॥—

ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధసరస కవితావిచిత్ర సలలితాపస్తంబసూత్ర కౌండిన్యసగోత్ర కూచిమంచి కులపవిత్ర గంగనామాత్యపుత్త్ర మానితానూనసమానసనానావిధరంగ త్రిలింగదేశభాషావిశేషభూషితాశేష కవితావిలాసభాసురా ఖర్వసర్వలక్షణసారసంగ్రహాద్దామ శుద్ధాంధ్రరామాయణ ప్రముఖబహుళ ప్రబంధనిబంధనబంధురవిధానసవీన శబ్దశాసనబిరుదాభిరామ తిమ్మకవి సార్వభౌమసహోదర గురుయశోమేదుర వివిధవిద్వజ్జ విధేయజగన్నాథ నామధేయప్రణీతంబైన చంద్రరేఖావిలాపం బను హాస్యరస ప్రబంధ రాజంబునం బ్రథమాశ్వాసంబు.

సంపూర్ణము.

శ్రీ ర స్తు.

చంద్రరేఖా విలాపము

ద్వితీయాశ్వాసము.

శ్రీరహితగేహా! చంద్రీ
వారవధూమదనసదన! వర్ధితసుఖరో
గారూఢిత మృదుదేహాన
నీరంగవిహారసాంద్ర! నీలనరేంద్రా!॥

వ. ఆకర్ణింపుము తావకీనకథావిధానంబు యదార్థంబుగా దొల్లి శ్రీశివబ్రాహ్మణవర్ణాగ్రగణ్యుండైన వీరభద్రభట్టారునకు శ్రీమద్వైఖానసవంశోత్తంసంబగు నంబి నరశింహాచార్యుండవ్వలి కథ యిట్లని చెప్పందొడంగె.

క॥ అక్కమలేక్షణ యది గని
చిక్కెంబో వీఁడు నాదు. - చేతికటంచున్
నిక్కుచుఁ దల్లికడకుఁ జని
మక్కువ నక్కథ యెఱుంగ - మఱువునఁ దెలుపన్॥ 3

వ॥ ఇట్లు దెలుప వేకటసాని యిట్లనియె. 4

క॥ నీతండ్రి క్రతువు కనుఁగొన
నాతితగతి నీలనృపతి - యరుదెంచి నినున్
రాతిరి గని మోహించుట
లాతులకుఁ దేన పుట్టె - నట్టయ్యె గదే॥ 5

క॥ ఏ మేమి! నీలాభూపతి
నీమీఁదఁ గన్నువైచి - నిష్ఠురజవవ
తా నా శరజాలని ళి
ఆ మెయున్నాఁతు డయ్యె - నా? మేలు భళీ! 6

క॥ కూతుఁర! యాతురపడి నీ
వాతని జేరంగ బోకు - మటు లాభము, వాఁ
డేతెంచు సంచులను ధన
మాతతగతి నించుకొంచు - వ్యామోహమునన్॥ 7

క॥ వలపెంత నీకుఁ గలిగినఁ
కులధర్మము తప్పరాదు - కుమ్మరిపురువుం
బలెఁ దిరిగి పట్టఁ బెంపగ
వలెఁ జుమ్మా! ముద్దుగుమ్మ! వగనాయమ్మా॥ 8

వ॥ అని యనేక ప్రకారంబుల లాలించి మేలెంచి తనకాలంబు
నాఁటి నాటకంబులు బూటకంబులు బోటిదనంబులు నీటులుకూటం
బులుమాటలు చాటుమాటు లేక తేటతెల్లంబుగా నబ్బోటితో జాటం
దొడంగె. 9

క॥ వేంకటశాస్త్రిలవంటి ని
రంకుశులను మరులుకొల్పి - యర్థము చాలన్
లంకించి నాకు నమ్మిన
కింకరులుగఁ జేసికొంటి -గిమ్మనకుండన్॥ 10

క॥ మున్నెంతివాఁడు వేఁడిన
గన్నతికం బీక మీఁదు - గట్టితి నీకై
మన్ననఁ గైకొమ్మని విటు
లన్నిత్యము మాయచేసి - లంకింతు వరాల్॥ 11

ఆ॥ వె॥ ఒకఁడుగానకుండ - నొకని రావించి
యొకనిచె తకేఁగు - చుండి నడిమి
దారి నొకనిఁ గూడి - తబ్బిబ్బుగావించి
ధనము కొల్లగొందు - దవిలి ముందు॥ 12

క॥ మందుల మంత్రంబులచే
విందులచేఁ బూతుచేత పీడెంబులచే
తందనపదములు నాటల
మందులఁ గావించి విటుల - మానక దోతున్॥ 13

ఉ॥ అందలముల్ శతాంగములు - నశ్వచయంబులు పాలకీలునున్
మందరశైలరాజనిభ - మత్తగజంబులు వెంట నంటి రా
ముందఱఁ బోందుగా ధనము - మూటలు మేటులుకాన్క-లంపి
నందిరసీమగాతు రస - మానసృపాలకుమారు లెప్పుడున్॥

క॥ నీకేమి చెప్పవలయును?
లోకు లెఱుఁగుదురు, నాటి - లో మదనుఁ డహా!
నా కనుసన్నల మెలఁగును;
కాకుండిన, నింత సొమ్ము - గడియింతు నఁటే?॥

క॥ అప్పారాయని సభలో
మెప్పొందితి సాటి సాని - మేళంబులలో,
చెప్పినఁ బగెగ నీమది
కిప్పుడు తోఁచును; మఱెవ్వరి - చ్చట సాటుల్॥

క॥ చెలమకుఁబిట్టలు చేరెడు
పొలుపున నా యింటి చుట్టు - భోగాభిరతిన్
పలుగు గులాములు తురకల్లు
వలగొని కానుకలు గొలుచు - వత్తురుసుమ్మీ॥

క॥ కట్టిన కోకలు గట్టక
పెట్టిన మణిభూషణములు - పెట్టక, సిరులుం
దొట్టి విటకోటి కొలువఁగ,
దిట్టతనంబునకు గొలువు - దీర్తుఁ గడంకన్॥

క॥ జూదంబులఁ బటువీణా
నాదంబులఁ దండలాస్య - నటనముల మతుల్
భేదించి విటజనంబుల
చే దండుగఁ గొందు ధనము, -చెప్పగ నేలా?

సీ॥ వలిప చెంగావిపా - వట కట్టిస్థలిఁ దాల్చి
జిలుగైన నరిగంచు - చీరగట్టి
కులుకు, గుబ్బలమీద - మలయజాతము పూసి
కట్టువాపని కరిబు - కంచు దొడిగి

లీలగా సిగ వేసి - పూలదండలు చుట్టి
ముత్యాల తాటంక - ములు ధరించి
కడియాలు కుంటెళ్లు గంటలొడ్డాణంబు
బవిరలు బావిలీల్ - బన్నసరులు

గీ॥ నుంగరంబులు కెంపుల - ముంగరయును
మొదలుగల సొమ్ములను దాల్చి - మురిపె మమరఁ
దిరుగుచును విటకోటుల - ధృతి గలంచి
హైరాన్నులు గడింతు మకునాన - చిన్నదాన॥ 20

క॥ నా వగ నా యొసపరినడ
నావాలుంజూపుకోపు - నామాటలతీ
రా వంతయు నీ వెఱుఁగ; వ
హా! వన్నెలకానికూఁతు - రా! యిది మేరా?॥ 21

క॥ చండ్లు పడెఁ బండ్లు కదలెను
గండస్థుఁజత్వార మొదవె - గాయము ముదిసెన్
గో[illegible]ను భంగమును బిగిచెడి
దిం[illegible]రుగు నేర్పు దప్పె - ధృతి మఱపూనెన్॥ 22

క॥ వృద్ధత్వ మివ్విధంబున
సిద్ధించెను గాని, యిపుడు - చిల్లరవిటులన్
బద్ధానురాగులుఁగ నని
రుద్ధజనకుఁ గేళిఁ దేల్చి - రోవెలఁ గొననే?॥ 23

క॥ కాన నీవును నావలెఁ - గాముకులను
వంచనము చేసి విత్తమా - ర్జించవలయు
గాక, యాతనిపై మోహా - క్రాంత పూనఁ
జనునె! వాఁ డెంత సౌందర్య - శాలియైన?॥ 24

॥ అసదృశ్యా[illegible]ముకుడౌటచే తను జదీ - యాంగంబునందెంతయున్
రసహాకొల్బలుబిళ్ళలు స్పహాళ ఘో - రస్ఫారజాగ్రత్ప మే
హాసుఖవ్యాధులు మానకుండును సదా - హా! వానిపొందూనినన్
నెన నంటుం గద! నీభగస్థితి•భయా - నిర్భూతభావంబునన్॥ 25

క॥ అది చెడుట నీవు చెడుటయే
కద; యెవ్వరు నిన్ను దేజి ♦ కనుగొనకయే న
వ్వెదరు, రోక కాసు నొసంగరు;
తుది నీ బ్రతుకు కేమ యగునో ♦ తోచదు నాకున్॥ 2

ఆ॥ వె॥ అనుచు బోధసేయు ♦ నట్టిమాయలమల్లి
బేసబెల్లి వగల ♦ వేసవెల్లి
నులిపి తెగులుబొల్లి ♦ నుల్లసిల్లెడు తల్లి
జూచి యాబొజుంగు ♦ జోటిపల్కె॥ 2

క॥ అమ్మా! నా మానస మిపు
డమ్మానిసితేనిమీద ♦ నంటివదల, డిం
కిమ్మాడ్కి జెప్ప నేటికి?
బొమ్మామరుచేతికీలు ♦ బొమ్మా! సరగన్॥ 2

క॥ ధనమేమి బ్రాతి నా కది
ఘనమే? ఘనమేచకవ్రి ♦ కటకచ! వాడే
పెనుమేటి పెనిమిటిగదా;
విను మే నిక్కంబువిన్న ♦ వించెద దల్లీ॥ 2

ఆ॥ వె॥ పెల్లుకల్లలల్లి ♦ బొల్లిమాటల జల్లి
మెల్లమెల్ల నిల్లు ♦ గుల్లసేయు
తల్లి గలుగు లంజె ♦ నుల్లోలమతి జేరు
పల్లవులకు సౌఖ్యకే మిల్లజగతి॥ 3

క॥ రమ్మించును నమ్మించును;
బొమ్మించుం గోకలాకు ♦ పోకల్ రూకల్
కొల్లిమ్మించు సొమ్ము లెమ్మిం
దెమ్మించును, లాగు లంజె ♦ తెగవిటవరులన్॥ 3

సీ॥ లఘువర్ణ గురువర్ణ ♦ లక్షణంబ రయక,
సరసపదార్థముల్ ♦ సంగ్రహించి,
వృత్తభంగము నకు ♦ వెఱపింతయును లేక,
గలసిన్ణ యనియాధి ♦ ఘనత గనక,

యపశబ్దములకు రో - యక, సంధివిగ్రహ
ప్రాణహాని విచార - పరత దక్కి
భావం బెఱుంగక, - పండితోత్తములతోఁ
గలయ నొల్లక, మహా కపట మూని

గీ॥ యతులఁ బోనాడి, యూరఖసం - గతి వహించి
తిరుగు వెలబోటి జీవన - స్థితి గణింపఁ
గుకవికృతకావ్యరూపాను - గుణతఁ బూని,
యరసి చూచిన నిస్సార - మగును బిదప॥ 32

క॥ లంజెయును బీఅకాయయు
మంజెయు బాల్యమునఁ జాల - మోహాత గొలుపున్
రంజన - చెడి ముదిసినవెను
కం జూడరు, ముట్టఁబోరు - గద నరు లెందున్॥ 33

చ॥ పలువలు చెంతజేరి యొక - పాతిక నేబులు చేతికిచ్చి ఛీ!
మొలఁ గల బట్ట విప్పి తగ - ముందుగఁ బాన్పునుండి వార లే
పలుగుదనంపు గూటముల - బాధలు వెట్టిన నోర్చి, పూనికన్
గులుకుచు నుండు న ప్పడుపుఁ - గూటి వెలందికొలంబుపెద్దయే?

సీ॥ పరధనాకర్షణ -ప్రాంతంబు ప్రాంతంబు,
వ్యర్థమాయావచో - వ్యసన రసన,
శఠవిటోచ్ఛిష్టాది - సదనంబు వదనంబు,
పలుబోజుంగుల చోంగ - బావి మోవి
పల్లవభయద కృ - పాణులు పాణులు,
కుటిలాఘవితతుల - కోపు చూపు,
కృత్రిమగుణగణ - గేహంబు దేహంబు,
పిడసంఘంబుల - సెజ్జబొజ్జ

గీ॥ పంచసాయకరోగ వి - పంచ ఘోర
యాతనాదాయకమూన ప్ర - యాత విటప
మదసలిలయుక్త మగు దోసి - మలపుయోని
కనుగొనఁగ వేశ్య హేయశ్భా - జనము గాదె?॥ 35

తే॥ గీ॥ ఇట్టివేశ్యాకులంబున - బిట్టువెన
నీకు జనియించి యున్నాళ్ళ - నేక విటుల
బలు తెఱంగుల బాధించి - బహుధనంబు
గూర్చి తీక నిప్పుడుపుఁగూడు - గుడువనోల!

క॥ పట్టి వని నన్ను దయఁ జే
పట్టి యతనిఁ దెచ్చి కూర్మి - బహుభాగ్యంబుల్
గట్టఁగఁ గొననోల్లు; వరో
కట్టిఁడివి గ దమ్మ, లేచి - కడ కటు వొమ్మా॥

క॥ మాతా! జామాతపయిన్
బూతులపాతిఱలు దీసి - పోయుదురట వే?
ఖ్యాతా! సగుణగణసం
ఘాతా! పూతా! విలాస - కలనోపేతా!

మ॥ చతుర్థున్ బుణ్యజనున్ సదాగుణయుతున్ - సౌందర్యశోభాస
ద్వితునిన్ జింతలపాటివంశభవునిన్ - నీలాద్రినామప్రజా
పతి నిట్టూరకనిందసేసెదవు, నా - పట్టానలే, కయ్యయో
మతి దప్పెంగద నేడునీకు జననీ - మాయామయోద్యోగినీ!

క॥ ఏలాగున నైనను నే
నీలాద్రినృపాలుఁ జేరి - నెయ్యి మెలర్పన్
లీలాలోలత నుండుదుఁ
జాలును నీ లంజెజాతి - సంబంధ మిఁకన్॥

క॥ అని తల్లిమీఁద గసఱుచుఁ
గనుగొనలను బాష్పవారి - గడువడి జాఱన్
జని నిజశయ్యాతలమునఁ
దను వొయ్యన జేర్చి యతని - దలచుచు నుండెన్॥

క॥ అ త్తఱి జంద్రిని జిత్తజు
డ త్తిమహోన్మత్తపాయ - కావళిక్రోధా
య త్తమతి నింప బోకే పటి
ప త్తి చెరింగి సిడసెంగి - పడిమూర్ఛిల్లెన్!

ఆ॥ వె॥ అర్చి పేర్చి మూరు(- హారతి నేచంగ(
గూర్చి కూర్చి పాడు(- గార్చుకొనుచు
మూర్ఛ(దెలిసి తనదు - ముంజేయి రొూనిలో
దూర్చి యతని(గూర్చి - దుఃఖపడుచు(43

ఉ॥ హా! యతిసారసుందరతర - రాంచితవిగ్రహా! నిన్ను(జూచి నే
నాయతమోహపాశవశ - నైతిని; సన్నసన్న నిప్పుడే
డాయ(గ వచ్చి నా భగత - టస్ఫుటఘట్టితపంచసాయకా
మేయశిలీముఖచ్ఛటల - మీటి రమింపుము నీలభూవరా॥   44

క॥ వారస్త్రీలకు మెచ్చగు
మారుండ వటంచు జనులు - మఱిమఱి యెన్నం
గా రూఢిగ విని యుందు; ను
దార విరహతాప మార్ప - దగదే నీకున్?॥   45

క॥ చూచినయప్పుడె పై(బడ
జూచి మరులుకొంటి వార - సుందరి నగుటన్
నీ చతుర కార్యపద్ధతు
లేచొప్పున నొప్పుననుచు - నెంతయు(బ్రేమన్॥   46

క॥ వాచె మొగంబు భగంబును
నీచరణము లాన యింక - నీవిట నాకున్
గోచరుడవు గమ్ము వెసన్
రాచినృపకుమార! వార - రమణీమారా!   47

క॥ వలరాజు చేత యాతన
బలువయ్యెను, దాళ(జాల(- బ్రత్యక్షుండ వై
చెలిమిని రమింపు మిందున్
గులుకున్ను నీలాద్రిభూప! - కోమలరూపా!   48

క॥ చలమేటికి రాకొమరా
బలువుగ జూడంగ నాదు - పజకు వేగన్
గులుకొప్ప వచ్చి భగము బ
గళ దెంగుము చండ్లుపట్టి - కసిదీరంగన్॥   49

క॥ సొమ్ములు కోకలు రూకలు
దెమ్మని నినుఁ జిక్కుసేయు - దీకొని ఖరబం
ధమ్మున దెంగుము ఘటిగా
నమ్మమె పెక్కేల? వార - నారీలోలా!॥ 50

క॥ చలమేటికి? రమ్మింక, గో
మలరూప! పిశంగనేత్ర! - మన్మథబాధల్
తలగంగ మనసుఁ దీరఁగ
బలువుగ దెంగంగ నాదు - పజ్జకు వేగన్॥ 5

వ॥ అని మహోన్మాదావస్థచే దేహస్వాస్థ్యంబు లేక చీకాకు
పడుచు దుర్గంధ బంధురంబై గొత్రముక్కవలె ననవరతంబు ద్రవించు
తన యుపస్థం జూచి యుపస్థతో నిట్లనియె. 5

ఉ॥ నమ్మినవేడ్క ప్రాతపని - పావడ పై కెగదీసి వైచి చో
కమ్ముగ గుద్దకింద నొక - కమ్మలదుప్పటి నెత్తువెట్టి మే
ధమ్మునిగుడ్చి లోనికిఁ ద - డాలున నంచులు మోయ దూర్చి
తిమ్మిరిఁదీఱ వాఁడెపుడు - దీకొని తాకునొ యో త్రికోణమా!

ఉ॥ ఎందఱు వొందుఁగూడి విష - యించిన నిర్ద్రవమైనితాంతమున్
గెందలిరాకుడా ల్వోయలు-గీల్కొనఁ బొంగుచు దెంగు మంచు లే
గందకఁ దీటతీఱక వి - కాసత నొందెదు నీకు దృప్తిగా
మందుఁడు నిలరా జెపుడు - మర్గము వెట్టునొ! యో త్రికోణమా

క॥ ఆకా? పోఁకా రూకా?
కోకా? మేఁకా? ను తేమి - గొనియిచ్చెను తా
నీ కాతనితో నే పని
పూకా! యీ కరణి నేల - పొరలెద వయసా।

సీ॥ తురకల మొడ్డలు - దూదేకు మొడ్డలు
గులాపు మొడ్డలు - గొల్ల మొడ్డ
లా బోయ మొడ్డలు - యలకాపు మొడ్డలు
చాకలి మొడ్డలు - సాలె మొడ్డ

అబిసీల మొడ్లు - పలువుల మొడ్లు
బాపన మొడ్లు భట్ల మొడ్డ
లింగిలీజుల మొడ్డ - లీడిగి మొడ్లు
పింజారి మొడ్లు - బేస్త మొడ్డ

గీ॥ తెన్ని దూరించి దెంగిన - నించుకైన
జడియకుండెడిదాన, వా - శ్చర్య మిపుడు
నీలనరపతి చచ్చు మొ - డేల నీకు
కాంతు గైకొను మో దోస - కారి పూక॥ 56

ఆ॥ వె॥ తృప్తి పడియె దేల - చిల్లి లోపల వాని
చుల్ల పెట్టినన్ను - గిల్లికొనుచు
నల్లిబిల్లి దెంగ - నుల్లసిల్లెదవు నీ
రుల్లిపాయచాలు - గొల్లికాయ॥ 57

వ॥ అని మఱియు మనోజాత నిశాత చూతసాయక వ్రాత ఘాత యాతనాధూత చేతోరవిందయై, కంది కుందుచుఁ, గొందలం బందుచు, వైవర్ణ్యంబు జెందుచుఁ, బాన్పుపయిఁ బడుచు, బొరలుచు, లేచుచు, వంగుండుచు, దొంగుండుచు, దెంగుండు దెంగుం డనుచు వాపోలుచు, సోలుచు, నుపస్థం బదుముకొనుచు, వ్రేలిడికొనుచు, వెక్కి వెక్కి యేడ్చుచు, వెడ వెడం గన్నులు తేల వేయుచు, విహ్వలించుచు, విసువుచు, విన్నంబోవుచు, వీణం బాణుల ముట్టక, బట్ట కట్టక, బోనంబు మెసవక, సురాపానంబు సేయక, పారిజాతంబుల నలంకరింపక, సుడివడుచు, సుక్కుచు, నసు రసు రనుచు, నడునెత్తి మొత్తుకొనుచు, నాయాసంబు పొందుచు, నారాటంబునం గుందుచుఁ, జింతించుచుఁ జేతులు పిసికికొనుచు, జినఁబోవుచు సీత్కారంబు సేయుచుఁ, జిడిముడి పడుచుఁ, జీకాకునొందుచుఁ, జెమ్మటలం దోఁగుచుఁ బలవరించుచుఁ బుస్లుకొరుకుచు, బైలు కౌఁగిలించుచు, బరవశం బగుచు, బెంగగొనుచు, బిసరుహాంబకుం దిట్టుచు, బిరబిర శరీరం బెఱుంగక మరుమందిరంబునం గిరికొని గాఢంబులై వంకరలై వరలు నిడుదసోగ హెహారంబు పెఱుంగు వెంట్రుకలు దెగలాగిపాఱవై

చుచు, నలుదిక్కులు కలయం జూచుచు, నవ్వుచు, "హా! నీలాద్రి న
పుంగవా! వచ్చితే'' యని లేచి "నా కుఱ్ఱపయిం గూర్చుండు"
మనుచు, బరిపరివిధంబుల మతిదప్పి, వెఱ్ఱిగొనిన వేపి తెఱంగున
నాడె సాలెపురువు చందంబున. మగ్గంబులో నాడెడి నాడెకైవ
మధుపానంబు చేసిన వానరంబుపోలిక, మూని కఱచు నక్కతొక్కన
భిడుగుమొత్తిన జనుని చందంబున, మూఁగ లాగున, ముల్లెపోయి
పారలు ముండవిధంబున, మొక్కుచు, మూల్గుచు, మొఱకి పిత్తుల
పిత్తుచు, మూకుఁడువంటి మూత్రద్వారంబు మొగివిప్పుచు, ముడుచుచు
మొగంబు దిగవైచుచు, మూర్ఛిల్లుచు, డెలియుచు, మోహదాహ
తాపంబునం దల్లడిల్లుచుండె, నయ్యవసరంబున,

క॥ వేంకటసాని కి దంతయు
గింకరు లెఱిఁగింప దుఃఖ - కీలితమతియై
కొంకుచుఁ గూతురి నునుప
ర్యంకము చేరంగఁ బోయి - హాహా! యనుచున్॥ 5

తే॥ గీ॥ బిడ్డరో! నీకుమునుపుండు - నడగరలు
పెక్కుమాఱులు తగిలిన - సుఖక్కకీవె
మాన్పుకొంటివి; యిటువంటి - మమత నాఁడు
కలుగదయ్యెను వట్టిదు - ష్కర్మ మొదవె॥ 6

క॥ అరయ నీలనృపాలుని
పేరును బెంకేమి? యతని - పెద్దలు మున్నే
తీరున నుండిరి? యూసిరి
వీరాగ్రణి విజయరామ - విభు డొసగెఁగదా॥

తే॥ గీ॥ ఇంతెకాని, జమీందారుఁ - డే యతండు?
పరమమూర్ఖుండు, బహులోభి, పాపచిత్తుఁ
డాత్మ దాసీరతుఁడు, వాని - కాసచెంద
నిహపరసుఖంబు లేదు; నీ - దేటి వలపు?

తే॥ ఎదురు వెట్టివేడ్కఁ జదరంగమాడెడు
బగిది నీకుఁ గాలు । పడుపుకూఁటి
సొమ్ము మ్రింగి చేర । రమ్మన్నఁ గైకొను
నట్టివాఁడు ముద్దు । పట్టి వినుము॥ 63

సీ॥ పండ్లతోమఁడు, గుద । ప్రక్షాళనము సేయఁ
డమవసనాఁడైన । హరిదినంబు
నందైనఁ గడు నూర । బంధిమాంసము లేక
కూడు భుజింపఁడు, । గురుముఖంబు
గాఁడు, తమ్ముల, జేర । నీఁడు, సత్కవులకు
వైశ్యుల పెండ్లిండ్ల । వలన వచ్చు
కట్నముల్ తా దురా । గ్రహమున లంకించి
లంజెలకిచ్చును । లజ్జమాలి,

గీ॥ వినయమునఁ దండ్రి తద్దిన । మునను విప్రు
బిలిచి యొకకాసు తవ్వెఁడు । బియ్య మీఁడు
పతితుఁడును, లోభి, చింతల । పాటి నీల
రాజు, ఛీ ఛీ యతనిమీఁద । మోజ దేల?॥ 64

పూచిన శాల్మలీద్రుమముఁ । బోలిన లోహితదీర్ఘ దేహమున్
గాచసమానపీతరుచిఁ । గ్రాలెడు కొంచపుఁగన్నుదోయి, జ్యే
ష్ఠాచపలాక్షి ప్రేలెడు వి । శాలతరాస్యముఁ గల్గువాని సం
కోచము లేక చూచి వల । గొంటివె? వారవధూశిరోమణీ॥ 65

క॥ సానులకు గబ్బి బెబ్బులి,
పూని కనుంగొనినవాఁడు । పోనీఁడు గదే,
హాని యొనరించు, హా! రతి
కూన! సరగఁ బాటిపొమ్ము । కొట్టామునకున్॥ 66

తే॥ నల్లమందును గంజాయి । కల్లుఁ బోతు
పిచ్చుకల మెక్కి నిను వాఁడు । పిత్తదెంగు
పత్త చినిఁగిన విడువఁడే । పాపి; వాని
దుడ్డువలెనుండు మొడ్డపై । దుంగలెత్త॥ 67

క॥ కుత్తయు పత్త్రయుఁ జినఁగఁగ
మొత్తును మత్తిల్లి, నీదు - మొడ్డకు దండం
బొత్తకు మని వేఁడిన వినఁ
డత్తులువబొజుంగు, వాని, - కాసింతురకే?॥ 6

క॥ పాపి! విను, వట్రియాసలు
చూపియ్యఁడు డబ్బు లంజె - సొమ్ముభుజించున్
పాపాత్ముఁడు పశుకర్ముఁడు,
మాపని రేపని భ్రమించి - మగ్గను వెట్టన్॥ 6

క॥ పిచ్చలు వడివడి రాయఁగ
గుచ్చులు మెయ్యంగ వాఁడు - గొనకొని తాఁకున్
గచ్చంత పగిలి సలుపుచుఁ
జచ్చేవే చంద్రరేఖ - సాంద్రసురేఖా॥ 7

క॥ పెద్దల నెఱుఁగడు, మాటలఁ
బద్దలు పచరించు, గర్వి, - భామకురతిలో
నెద్దువలె మెలఁగు, నీ కా
బుద్ధివలదు; మానుమమ్మ - పుత్త్రడిబొమ్మా॥ 7

క॥ ఖలుఁడైన నీలనృపుఁ డీ
యిలపై నెన్నాళ్ళు బ్రతుకు - నే? సరసాంబా
గళకలితకనకమయమం
గళసూత్రోత్కృష్టమహిమఁ - గాక కుమారీ॥ 7

తే॥ గీ॥ రొక్కమిచ్చెడు నిటుఁ జూచి - దక్కినట్లు
తక్కుచును బొల్లిమాటలఁ దనుపుఁగాని
నిక్కముగ మానసంబీయ నిశ్చయించి
వారకన్యక యీరీతి - వలచు నటవె? 7

క॥ ఎక్కడి నీలాద్రినృపుం
డెక్కడి యడియాస? వలపు - లివికూడ, నీఁకన్
గ్రుక్కిన పేరు తెఱంగునఁ
గిక్కురు మనకుండఁ జనుము - గేహంబునకున్॥ 7

వ. అని వినయవిస్రంభగంభీరసంరంభంబులు గుంభింప బలుక, నచ్చిలుకలకొలికి కంతకంతకు వింతవింతలుగ దురంతి నితాంతవిప్రలంభవేదనాభరంబు భరింప రాకుండఁ గరంబు దళంబుగాఁ బరవశత్వంబు నొంది మాఱుమాటాడ నోడి, మోడిన కోడిచందంబునఁ దలవ్రేలవైచుకొని, కదలమెదల నేరక కన్నులు మూసికొని, యూరక శరీరంబు నీరు విడువ శయ్య నొయ్యనవ్రాలి తూలం గనుంగొని తెంగను లోఁగి దుఃఖాంభోధి మధ్యంబున మునింగి కన్నీరు లేఱులై పాఱి వెల్లివెరియ డిల్లపడి తల్లడంబున నుల్లం బనియ మెల్ల మెల్లన నప్పల్లవమనోభూతంబున కాతతగతిఁ జల్లనిపనులు సేయం దలంచి తన దాసికాజనంబులుం దానును దాని నిజశయ్యాతలంబునం జేరి.

సీ॥ భగమధ్యమున మంచి - చిగుళుప్పఁ గూరించి
పైఁ గొండనల్లేరు - ప్రస్తరించి,
లంబస్తనప్రదే - శంబున రేవడి
దూలగొండిచిగుళ్ళు - గీలుకొలిపి
కన్నులలోన న - ర్కక్షీరములునించి,
ముక్కుఁగూండ్లను నావ - ముద్దలుంచి,
వీనులలోపల - వేఁడి నూనియపోసి,
నాలుకఁ జెముడు పా - ల్చాలఁ బొడిచి,
గీ॥ మేన తాసున్న మెంతయు - మెత్తి, నెత్తి
గొఱిగి, నిమ్మపులుసు గంట్ల - గ్రుమ్మి, లోని
కిముడ నేపాళము లొసంగి, - యిట్లు శిశిర
కృత్యములు సేయ, నప్పుడ - క్కతనవనిత॥ 76

క॥ బడబడఁ బిత్తులు పిత్తుచు
బడిబడి బహుభంగిమీఱఁ - బాఱుచు మఱితా
నోడ తెఱుఁగక పెనుమూర్ఛాఁ
గడు సోలఁగఁ దల్లిగాంచి - కటకటపడుచున్॥ 77

॥ వేంకటసోమయాజి కిది - వేగ మెఱుంగగఁ జెప్పకుండినన్
గింకవహించి దుఃఖపడు - కేవల మాతఁడె దీనిగన్నవాఁ,

డింకట మండనేల? యని । యేడ్చుచు నాతనిఁ జేరి యంతయున్
జంకక చెప్ప నాతడును । సంభ్రమదుఃఖభయార్ద్రచిత్తుఁడై॥

తే॥ గీ॥ వెత్తిలం జెవు, కాకున్న । విషము బుది
శిశిరకృత్యంబు లీరీతిఁ । జేతువటవె?
చల్లయును నన్నమును బెట్టి । నల్లమందు
లోని కిప్పించి చేయింపు । తాన మిపుడ॥ 7

క॥ ఈచందంబున జేసిన
నీచిన్నది బ్రతుకు నిపుడు । నిక్కము, దానిం
జూచెద నన గ్రతు వూనితి,
నీ చోటుం దరలి రాగ । నిది చెడునుగదా॥ 8

ఉ॥ చన్నుల జందనం బలది । జానుల వంటి చిగుళ్ళుగప్పి వా
ల్గన్నుల గప్పురంబు గలి । కం బిడి, బాహువులందు బొందుగా
దిన్నని తూండ్లు జుట్టి, నును । దేనియ మోవిని జిల్క, వేగమే
చిన్నది తెల్వి నొందు నిక । చిత్తములో వగ బూన నేటికిన్॥ 8

క॥ అది లెస్సగ నున్నంతట
మనమున నీలాద్రిరాజు । మోహంబున నీ
సదనమున కరుగు దెంచును,
పదపడి మనకిరువురకును । భాగ్యము లిచ్చున్॥ 8

క॥ వస్తాడు నీఁభూపతి
తెస్తాడు ధనంబు, నీ క । తి ప్రమదముగా
నిస్తాడు, విరహ వేదన
జస్తాడా? నమ్ము మదిని । సందియ మేలా॥ 8

ఆ॥ వె॥ అనుచు దెలియ జెప్ప । నామోదహృదయమై
నరగ నరిగి యుల్లు । సలుప, చంద్ర
రేఖ రేగు బువ్వు । వైఖరి డెల్ప చే
వలపు గులకరింప । నలరుచుండె॥

క॥ నీలాద్రి నృపుం డచ్చో
సోలుచు విరహానలా త్రి । స్రుక్కివగచుచు

జాలిం బొందుచు నేడ్చుచు
వాలారుచు నింక నేటి । వల పనుకొంచున్॥

సీ॥ దాని జానుగు యోని లో । నటింపని మహాహా
దండదర్పితకామ । దండమేల?
దాని కోమలసుధా । ధరము గ్రోలని మధు
రసరుచివ్యాలోల । రసన యేల?
దానిలంబస్థన । తాండనం బబ్బని
పరికవాటోపమ । వక్షమేల?
దాని జానుయుగ ము । ద్రసము సేయని దీర
దర్వీ సమాన హా ॥ స్తంబులేల?
గీ॥ దాని నిర్భరమధుమదా । హీనదేహ
గాఢ పరిరంభసంభోగ కలన లేని
భూరివిస్తారశాల్మలీ । భూజతుల్య
పుష్టియుతఘనమద్దేహ । యుష్టి యేల? 86

క॥ దానిని మక్కువఁ దొడపైఁ
బూని కనుంగొనని రాజ । భోగం బేలా?
యీ నెఱవయ సేలా? యని
మానని చింతాభరమున । మఱఁగుచు మఱియున్॥ 87

చెండురుకావిపావడయు, । సైకపుబంగరు వ్రాతచీరయున్,
ముందలకుచ్చుగచ్చు, తెలి । మొగ్గలకంచెల, మించుచేమపూఁ
గుందనపుంగడేలు, వగ । గుల్కెడి క్రొమ్ముడి, పొత్తుబొందు, సొం
పందెడు దాని మేనిసొబ । గద్దిర! నామదిఁ గొల్లలాడెడిన్. 88

అని దురంతచింతాక్రాంతస్వాంతుండై, 89

సీ॥ గ్రుక్కుత్రిప్పును, బంక్లు । కొఱుకును, మూల్గును,
నీల్గును, మిగుల గ । స్సిరునించు,
అస్సురసురను, పింగు । పిసికికొనును, నోరు
మోఁదుకొను, "న్లంజె । ముండ యిచటి.

కేలవచ్చెను? దాని నేల చూచి విరాళి
జెందితి" ననుకొను - "చెడితి, బడితి
నెవ్వరి బంపుదు? - నేరీతి నదివచ్చు?
నేమిసేయుదు? దైవమిట్లు వెతల
గీ॥ పాలుగా జేసె, నాటి నృ - పాలకోటి
లోన నగుబాటు లయ్యెగా - లూనరాని
విరహపరితాపభరమున - వేగ దరమె?॥"
యంచు బలవించు దలవంచు - నార్తిగాంచు॥

సీ॥ తములంబు తినడు, భోగమువారి నాడింప
డన్నంబుకుడువడు - సన్నవన్నె
కోకలుగట్టడు; - కొలువు గూర్చుండడు,
జలకమాడడు, గంద - మలదుకొనడు,
వేపులతోడాను - వేటకు బోవడు,
ననుపుకత్తెల గూడి - నవ్వుకొనడు,
వేంకటముఖ యజ్ఞ - వీధి, గనుంగొనడు, భా
గవతుల వేషవై - ఖరుల గనడు,
గీ॥ కటకటా! చంద్రరేఖావి - కటకటాక్ష
వీక్షణాక్షీణవాతూల - విజితదేహ
బాలభూరుహము డగుచున్న నీలనృపుడు
పరవశత లేచి, వనలతా - తరుల చూచి॥

క॥ కమ్మవిలుకాని తూపన
నమ్మఖశాలాంగణమున - నగపడిచనె, నో
యుమ్మెత్తకొమ్మ! నీ వా
క్రొమ్మెత్తనిమినిసాని - కొమ్మం గనవే॥

క॥ వింటివో లేదో, శునకపు
దంటెమువలె బిఱ్ఱబిగిసి - తలగని వలపున్
గొంటిని గనినది మొదలుగ,
తంటెపు మోకా! యిదేమి - తబ్బిబ్బొ కా?

వె॥ కప్పు నిప్పు గలుగు - గొప్ప కొప్పులరారు
నప్పాలంతి చొప్పు। దిప్పుకిప్పు
డొప్పు మీఱ మీరు। చెప్పరే గుప్పున
మెప్పులిత్తు నుప్పి। తుప్పులార॥ 94

క॥ మీ రంద ఱొకటి వైపోలు
పారిందట మూన బల్కి। యతిరయమున నో
కోరింద డొంకలారా!
సారేందు ముఖలలామ। జాడ దెలుపరే॥ 95

క॥ మారా త్రి నెంత వేడిన
మారాకడ దెలియజెప్పి। మాతాడక రో
జోరీగలార! మీ రా
నారీ రత్నమును దెచ్చి। నాకొసగరు గా? 96

క॥ చింతలపాటి కులీనుడ
చింతాసంతాపచలిత। చిత్తుడ నిను నేఁ
జింతామణిగా నెన్నద
జింతా! యకాంత తెరువు - చెప్పుము నాకున్॥ 97

సీ॥ వ్రణికిణాంకితయోని। గణికాలలామ నా
లోకింపరే తుమ్మ। మ్రాకులార!
తుంబీఫలమాన। లంబమానోరోజ
బొడగానరే బట్ట। కడుములార!
యింగాలకంబళ। శృంగారతర కేశ
పాశ వీక్షింపరే। పాశలార!
క్రకచదంష్ట్రాంకురా। గ్రమ్మృదుత్వసంయుక్త
దేహ గానరె తిప్ప। తీగలార!

గీ॥ ఉష్ట్రిరదనచ్ఛదోపమా - నోష్ఠబింబ
సీడ జూడరె మీరు। జిల్లేడులార!
మృర్ధళ సమాన విపరీత। మధ్య జంద్రి
గాంచరే నిక్కముగ నేడు। గారలార!॥ 98

ఉ॥ పోదులబ్రోదులార! కడు ♦ బూచిన పీలిరితుమ్మలార! బల్
బాడిద చెట్టులార! ఫలభాగ్యవిమృష్ట కుంజంబులార! యా
వేడుకకత్తె చిత్తమున ♦ వేడుక మీఱఁగ వేగిరంబు మీ
నీడకు నీడకొక్క సర ♦ ణిం బఱతెంచదుగా వచింపరే! 99

క॥ బెండా! మూరొంగండా! యా
దొండా! మీయండకిపుడు తోరము మీఱన్
దాండవ మాడుచు మేలిప
సిం డందందెలచంద్రిరాడ్జె ♦ చెప్పర జెపుడా? 100

క॥ నా కెదలోపల విరహము
చీకాకుగఁ జేయఁ జొచ్చె ♦ జెప్పర నిపు డో
కాకీ! ఘూకీ! కేకీ!
పూ కీదగు మేనిసాని ♦ పోడ జూపకుగా॥ 101

క॥ కృకవాకులార! మాద్య
త్కృకలాసములార! గవయ ♦ కిళకళశునీ
వృకజాతులార! బోగపు
సకియలతలమిన్న చంద్రి ♦ సానిం గనరే॥ 102

క॥ ఉరుతాపకరణకారణ
వరతామరసాశుగములు ♦ వైచి మరుడు, లి
స్ఫురితాంగిఁ జూపుమిపు, డో
యుఱ్ఱుతా! మామాట సేయ ♦ నొప్పినఁ గోఱుతా?॥ 103

క॥ పందీ! నీగాత్రసదృ
క్సౌందర్యకళావిలాస ♦ చంచన్మార జి
న్నందనమంథిర యగు నా
యిందీవరపత్రనేత్రి ♦ నిటు చూపగదే॥ 104

క॥ నీ తీరు గలుగు రూపము
చేతన్ విటకోటి సవయ ♦ జేయుచు గడకన్
శాతర లాడెడి పసుపుం
గోతిని వీక్షించినావె? ♦ కోతీ ప్రీతిన్॥ 105

క॥ కల్లు కడుఁ ద్రావి ప్రేలుచు
హాలీసక మాడుకొనుచు - సది యిచ్చటి కు
ద్యల్లీల రాదె? బల్లీ!
పిల్లీ! కడుముద్దుఁజిలుకు - పిల్లలతల్లీ!॥ 106

క॥ నీలాద్రి రాజనాముఁడ,
వాలెంబున దానిఁ జూచి - వలచితి నేఁడా
స్థూలోపస్థాన్వితగణి
కాలలనన్ జంద్రరేఖంఁ - గంటివె? ఖరమా?॥ 107

వ॥ అని మఱియును 108

చ॥ మనసిజమాయలం దగిలి, - మ్రాఁకులఁ దుప్పలఁ బక్షిజాతులన్
వనమృగ కోటలం దలఁచి - వారక యీగతి వేఁడి, వేఁడినీ
రు నయనపాళి జాలుకొన - రోదనమెంతయుఁ జేసికొంచుఁ, బూ
చిన విషముష్టిభూరుహము - చెంగట నీలశిలాతలంబునన్॥ 109

క॥ చేరి కళేబర మచ్చోఁ.
జేరిచి, హా! చంద్రి! నాకుఁ - జెప్పక కలవం
గారణమేమి? మ త్రెవ్వని.
కోరిక దీర్పంగఁ దలఁచు - కొంటివొ చెపుమా॥ 110

క॥ కోకలు రూకలు నాకులు
పోఁకలు మేఁకలును బట్టు - బొందులు సొమ్ముల్
నాకంటె మిక్కిలీగల
రాకొమరుఁడు గలఁడె యీ ధ - రావలయమునన్॥ 111

క॥ చక్కనివాఁడ, రభసమున
కుక్కుట మార్జాలశునక - కూర్మరతుల వేఁ
జొక్కింపంగలవాఁడను,
జిక్కులుపెట్టంగ నీకు - జెల్లునె? చంద్రీ!॥ 112

క॥ రమ్మా, నాయభిమత మిపు
డిమ్మా, యిమ్మాడ్కి నేఁచ నేటికి? హానన్నుల్

గొమ్మా సమ్మతి నిచ్చెద
గొమ్మా! వెల ముద్దుగుమ్మా! । గుబ్బలగొమ్మా॥ 113

ఉ॥ జాలముచేసి మారశర । జాలము పాలుగ జేయ నాయమా
తాళగజాల, నీ విరహ । తాపభరంబు కరంబు హెచ్చె, నీ
తాళఫలోపమానసము దగ్రకుచద్వయ మక్కుజేర్చి లీ
లాలలితోపగూహనక । ళాకలనన్ సుఖయింప జేయుమా॥ 114

శా॥ శోషించెన్ మదనోపతాపమున న । త్యుద్రోన్నతస్థూలసు
ద్రోజోద్యత్తనుయష్టి, పుష్టిగను మం। దుల్ చేసిన న్ గా, దహా
రోషం బూనక నేడపారకరుణా । రూఢాత్మపంకేజ వై
పోషిద్రత్నమ! చంద్రి! నీయధరపీ । యూషంబు నాకీయవే॥

క॥ పెక్కు తెఱంగుల నీకున్
మ్రొక్కెద జలమేల? నాదు । మోహము తీఱన్
చక్కరవిల్తుని కూటమి
నక్కటముగ దేల్చి యేలు । మీ దాసునిగాన్॥ 116

క॥ మేలెంచెద, సామ్రాజ్యం
బేలించెద దొంటిసతుల । యెల్లనికంటెన్
లాలించెద, పాలించెద,
దేలింపుము రతుల నన్ను । దేకువ మీఱన్॥ 117

క॥ చక్కరవిల్తుని బారిన్
జిక్కితి. నీ హృదయుగకు । శైశయములకున్
మ్రొక్కితి, దక్కితి, నిక నీ
తక్కులు డిగద్రొక్కి నన్ను । దయజూడగదే॥ 118

తే॥ గీ॥ గంధ మత్తరు జవ్వాది । కస్తురియును
దొడ్డయొడ్డాణమును గమ్మ । దోయి క్రొత్త
పట్టుచీరలు కుచ్చుల । బావిలీలు
రొక్కమిదె గొమ్మ నీలంజె । టక్కుమాని॥ 119

తే॥ గీ॥ తాళజాలను, నీవింత । జాలమేల
చేసెదవు? నన్ను మిక్కిలి । చెలిమి రతుల

నేలుదివా వేగ మాటాడి ♦ ఫాలలసిత
సరసనవచంద్రరేఖ! యో ♦ చంద్రరేఖ॥ 120

ఉ॥ తియ్యని ముద్దుమాటలును, ♦ దేనియగాత్రెడు బొల్లిమోవియున్
బయ్యెదకొంగులో బొదలు ♦ బల్చనుగుబ్బలు, మంగలంబుతో
గయ్యముసేయుమోము, నులి ♦ గన్నులు, తోరపుగానునాకుజా
పియ్యెడ మారుకేళి గడు ♦ నేలుము, జాలముసేయ కింతయున్

మ॥ అమలంబై, తరుణారుణద్యుతిసమే ♦ తాశ్వత్థపత్రాభమై,
రమణీయస్ఫుటదీర్ఘలింగయుతమై, రంగద్ద్రినోపేతమై,
సమనమై, రోమవిహీనమై, వెడదమై ♦ జానొప్పు నీ మారగే
హము, నాకర్మిలి జూపి ప్రౌఢరతినో ♦ ల్లాడించు చంద్రీదయన్

వ॥ అని మఱియును, 123

ఉ॥ హా! యను, జంచరీకవిచ ♦ యాంచితకుంచిత రోమకామగే
హా! యను, దానవమానితను ♦ హాద్విపమోహానమోహనైకబా
హా! యను, గంకకాకమహీ ♦ హా శితదుర్భరనిర్భరాతిదే
హా! యనుజంద్రి! తాళనహా ♦ హా! యెనుభీతశిరోరుహా! యనున్

ఉ॥ డాయగ రాకు నన్ను మరు ♦ డా! యను, నేచగ లనే రిక్కతే
డా! యను, వద్దువద్దు చను ♦ డా యను, సోకక పొమ్మగాలిపీ
డా! యను, చంద్రితల్లి వఱ ♦ డాయను, వేంకటశాస్త్రి నేడురా
డా!యను, కూతుగూర్పదగ ♦ డాయను, నేగతి? దేపుడాయనున్

క॥ ఆకరణి నుడివి డేరా
మేకువలెన్ బిఱ్ఱబిగిసి ♦ మిట్టిపడు నిజా
సోకసుమకామదండము
జేకొని చీకుచును బుద్ధి ♦ జెప్ప దొడంగెన్॥ 126

ఉ॥ చాపలమోపు చంద్రినిను ♦ జక్కగ జక్కరవింటిదంటపెన్
గాపురపింటిలోపలికి ♦ గ్రక్కున దూరి సుఖంపకుండ నం
తాప మొనర్చి యేగె నటు, తాళుమటన్న నుదాళకేల యు
ద్యాపనశక్తిజూపెదవు ♦ దండము నీకు మనోజదండమా॥ 127

ఉ॥ గచ్చులు మచ్చులచ్చెరువు - గా గడలన్ వెదఁ జల్లు జంద్రి బల్
పచ్చనితక్కుదోయి గల - పక్కిహుమాయువజీరు నింటిలోఁ
జొచ్చుచువచ్చునిమ్మగులఁ - జొక్కుచుఁ గ్రీడయొనర్చుచుండగాఁ
నిచ్చలు దృష్టిజేసెదను - నిల్వవె కొంచెముసేపు దండమా

ఉ॥ పెక్కు తెఱంగులం గరని - పీడన మే నొనరించి వంచినన్
సుక్కిక మిట్టిమిట్టి తల - జూపుచు సన్ననిపంచెఁ జించుచున్
మొక్కలపాటుఁ జూపెదవు - మున్నుఁ ద్రికోణము లెన్నిజూపితిఁ
ద్రొక్కెద నిక్కు మానుమతి - మూర్ఖమనోభవదీర్ఘ దండమా।

ఉ॥ కాయలు గాచె నీదు తల - కాయ యహా సుకుమారవారక
న్యాయతకచ్ఛపోపమభ - గాంతరనిత్యగతాక్రమో
ద్ఘేయసమగ్రఘట్టనవి - శేషతరాపద నైన నింక నో
కాయజదండమా! విసువుఁ గైకొని యూరక నుండ లేవుగా। 130

ఉ॥ పంకము లంటె నాకు బహు - భంగుల నీ కతన న్విలాసవ
త్సంకజపత్త్రినేత్రలను - బల్మినిఁ బట్టగఁ దద్విశాలమీ
నాంకగృహాంతరాళభరి - తాత్మజలప్లుతపాంశుసమ్మిళ
త్పంకము నీకు నంటెఁ గద - పాపపుమేఢ్రమ! యిట్లు సేతురే॥

ఉ॥ ఎందఱి వేఁడుకొంటి? మఱి - యెందఱిపాదము లంటుకొంటి? ముం
దెందఱి నాశ్రయించితి? నిఁ - కెందఱికిన్ బ్రణమిల్లఁ జేసెదో?
కొందల మందెడి న్మనసు - గొబ్బున నా మన వాలకించి, యా
బందెలమారి చంద్రి భగ - భాగ్యముఁ గోరకు మారదండమా

సీ॥ కమలపత్త్రస్ఫూర్తిఁ - గనుపట్టు భగములు
మించుటద్దమ్ముల - మించు భగము
లశ్వద్ధపాండుద - ళాకారభగములు
పనసతొనలఁ బోలు - ఘనభగములు
దింటుఃపు వ్వ - వంటి భగింబులు
నీతిగింజలరీతి - నెసఁగు భగము
లలపాదిపా ట్టల - వలనుంపు భగములు
కాకిపిల్లలనోళ్ళ - గతిభగములు

గీ॥ పెక్కు జూపితి నీవును - నిక్కుకొనుచు
నన్నలోఁడ వెట్టి వెడలితి - వకట యిపుడు
చంద్రిభగ మేమి! భాగ్యమా! - సైపుమా! ము
దురంగులింగమా! చాలవా - దుంగుమావి॥ 133

క॥ తులువలు వడివడి దాకగ
లలి, జనిగిన పూక దెంగు - లకు వెలచునె నీ
తలబ్రద్దలగును దానిం
దలచి నిగుడఁబోకు మదన -దండము యింకన్। 134

సీ॥ కొంకేది బానిస - గుడిసెలు దూఱుట
పరికించి చూడ నీ - కొఱకుగాదె?
బత్తిని దొమ్మరి - తొత్తుల నిల్పుట
గొనకొని యున్న నీ - కొఱకు గాదె?
గోడిగలను గొని - కూడుల గట్టుట
కొంచ కెంచెగ నీ - కొఱకుగాదె
బాలవిధవలకు - నోలిమాన్యములిచ్చు
టరసిచూడంగ నీ - కొఱకుగాదె

గీ॥ వారకన్యకలకు సేన - వారితముగ
గోకలును రూకలిడుట నీ - కొఱకుగాదె
కూళతన మాను టెల్ల నీ కొఱకుగాదె
యోమకారోత్సవమా! శాంత - మూనుకొనుమ। 135

ఉ॥ తేనియకంపు పెంపు గల - తేజము ఝల్లున జెల్లువారగా
గో నెలలీల దేరు చను - గొండలు సిండయు దాండవింపగా
గానుగఱోలుబోలు వెయి - కంపిల బైకొని మేఢ్రదండమా
దాని పకార కొమ్ము వెడ - దాకక ప్రక్కలు సేయు టెన్నడో॥

ఉ॥ కుక్కుటమోళికా భగన - గొల్లి నఖంబులగిల్లి మెల్లనే
చొక్కు మన్మథాలయము - జుంబన మొంతియు జేసి దానిలో
గ్రుక్కునమోవిదూర్చి వగ - గైకొని పీల్చన జంది) మిక్కిలిం
జొక్కరమింప నిచ్చుగద - సొంపుగ నో లవడా తడాఖునన్॥

శా॥ ఆభూతాకృతిచంద్రిసాంద్రతరరో । మాంచత్రికోణంబులో
నాభోగస్ఫుటచండతాండవమహా । వ్యాపారకేళీకలా
లాభం బందెద నంచు నిక్కెనను నే । లా సారె గారించెదో
శైథిస్తంభమ దాని । హాం దెలుపలెన్ । సిద్ధించు నీకి త్రతిన్॥

ఉ॥ గొల్లెనకంభ మంత నిడు । గొల్లి, చోకారపు నల్లితీగెల
ట్లల్లికగొన్న రోమము లు । నద్రిగుహోపమ మా బిలంబునన్
దెల్లని కొబ్బగంజి పస । మించు ద్రవంబును గల్గు చంద్రి మా
రిల్లెపు డీవుసొచ్చెదవొ । హెచ్చరికన్ బహుదీర్ఘ శిశ్న మా॥ 13

ఉ॥ నిచతకోర్చి బంధుజన । నిందకురోయక దొల్లి గార్ధబిన్
జూచియు నిన్ను మిట్టిపడ । జొచ్చిన నీచపలంబు దీర్పగా
లోచితవృత్తి గైకొనియు ॥ నొద్దికమీఱగ దాని యోనిదూ
రించిననాడ గాదె! నిను । రిత్తగజేయగ నాదు మేఢ్రమా॥

చ॥ వినువిను, వద్దువద్దు, య । వివేకము బూనకు, చంద్రిపూకు పై
మనసిడకంచు జెప్పినను । మానక మిట్టిపడేవు జొచ్చినన్
ఘనముగుపుండ్లునున్ సెగయు । గడ్డలు నంటచెడేవు ఎటానుమీ
యనుపమరూపనిర్జిత మ! హాగజదండమ! మారదండమా! 14

వ॥ ఇట్లనేక ప్రకారంబుల మనోవికారంబుచేతం జేతనా చేత
జ్ఞానవిహీనుండై యానీలాద్రిరాజన్యశతమన్యుం డుద్దండంబు గదం
నుండి గండుకొని వచ్చు కుసుమాయుధవిధుమలయాచల సమాగ
వాతపోతిమధువ్రతపరభృతకీరశారికావారంబుల గుఱించి దూషింప
దొడంగె.

క॥ మదనా! మదనాశుగచయ
మదనా! చెల్వరేగి యేయ । నాతితశశధృ
ద్వదనా! మృగలోపన్నా
సదనా! యెదనాటెనిపుడు । శంబర మదనా॥ 14

తే॥ గీ॥ సకలపురుష హృదయారి । సంఘటించు
సాని నిచంద్రరేఖాభి । ధాన ఘూని

కేరుచున్నది, దానిపై । గినుకమాని
తద్విరహి నన్ను నేచంగ । దగునె? చంద్ర॥ 144

క॥ ఫణిరోమరేఖ యగు న
గణికాంగనమీద బోవ । గా వెలి సమీ
రణమా! మేము నేచగ గా
రణమేమి? తలంగు సత్త్వ । రత సద్బుద్ధిన్॥ 145

ఉ॥ మిమ్ము జయించు మించుగల । మేలినునుం బెనుగొప్ప చేతనే
మమ్ము మనోభవప్రకట । మార్గణజాలము పాలు చేసి తా
గిమ్మనకేగె దానిదరి । జేరరు, చంపకగంధి యంచునో
తుమ్మెదలార! మీరిచట । ద్రుళ్ళెదరక్కట! శౌర్యహీనులై॥

క॥ ఆ వెలవాలంతి గని నే
గేవలవిరహార్తిచేత । గృశియించెడిచో
నీవు చెవుల్ చిందఱగొన
గోవెల! కూయకుము నన్ను । గొఱితన్ వేయన్॥ 147

క॥ పరపురుషారం బంతయు
వారియించుచు నేచు చంద్రి । యంచితబింబా
ధర మాని సుఖంపక, త
త్పరవశు నను నేచ నేమి । ఫల మగు? జిలుకా!॥ 148

చ॥ అని యనివార్యమానమద । నాపదచే సకలప్రపంచమున్
దనువును బేరునున్ మఱచి, । తన్మహనీయవియోగవార్ధిలో
మునుగుచు దేలుచున్, బరమ । మూర్ఖతచే బలవించుకొంచు, న
జ్జనపుంగవుండు కడు । సత్త్వము పెంపు దొఱంగి మూర్ఛిలెన్॥

తే॥ గీ॥ అనుచు శ్రీనంబి నారసిం । హార్యవర్యు
దానతిచ్చిన, శివభూసు । రాగ్రగణ్యు
డైన వీరన విని యద్భు । తాత్ము డగుచు
బిదప కథ జెప్ప దతులిత । ప్రీతి ననుడు॥ 150

క॥ మారాకారా! కారా
గారాంతర విహరణోగ్ర । కర్మఠ! పారా

వారావృతధరణీతల
వారవధూజాల! నిత్య! వర్ణితశీలా!॥ 15

మాలిని:—హరిగుణగణఖేలా! యంగజవ్యాధిలోలా!
పరిచితవిటజాలా! బాలరండానుకూలా!
నిరతరచితజాలా! నీచదాసేయపాలా!
దురితచయవిశాలా! దుర్గుణౌఘాలవాలా! 15

—: గద్యము :—

ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధ సరసకవితా
విచిత్ర సలలితాస్థంభసూత్రి కౌండిన్యసగోత్రి కూచిమంచి కుల
పవిత్ర గంగనామాత్యపుత్త్రి మానితానూనసమాన నానా
విధరంగత్రిలింగదేశభాషావిశేషభూషితాశేషకవితావిలా
సభాసురాఖర్వసర్వలక్షణసారసంగ్రహోద్దామ శుద్ధాం
ధ్ర రామాయణ ప్రముఖబహుళ ప్రబంధ నిబంధన
బంధుర విధాన నవీనశబ్దశాసన బిరుదాభిరామ
తిమ్మకవి సార్వభౌమ సహోదర గురుయశో
మేదుర వివిధవిద్వజ్జనవిధేయ జగన్నాథ
నామధేయప్రణీతంబైన చంద్రరేఖా
విలాసంబను హాస్యరస ప్రబంధ
రాజంబునం ద్వితీయా
శ్వాసంబు
సంపూర్ణము.

శ్రీరస్తు.

చంద్రరేఖా విలాపము

తృతీయాశ్వాసము.

శ్రీరతి సతీ- మనోహర
చారుతర గృహాయమాన - శష్పావృత వి
స్తారభగాన్విత చంద్రి
నీరంధ్రా శైవ్యలోల! - నీలనృపాలా॥ 1

వ॥ ఆకర్ణింపుము తావకీనకథావిధానంబు, యథార్థంబుగాఁ దొల్లి శ్రీశివబ్రాహ్మణవర్ణాగ్రగణ్యుం డైన వీరభద్రభట్టారకేంద్రు నకు శ్రీమద్వైఖానసవంశోత్తంసం బగు నరసింహాచార్యవర్యుం డవ్వలి కథ యిట్లని చెప్పం దొడంగె. 2

క॥ అంతటఁ బటఘటితగృహా
భ్యంతరమహిపానుపుష్ప - బంధురబలవ
ద్దంతయుతశయ్య నమ్మహి
కాంతుఁడు లేకున్న దాసి - కలు డాసి కడున్॥ 3

క॥ కళకళ మందుచు, మన వీఁటఁ
గొలగొల మనుకొంచుఁ జుట్టు - కొని యుండఁగఁ గో
మలగతి నేడకుఁ జనెనో?
తెలియ దహా! దైవమాయ - తీరెట్లగునో?॥ 4

సీ॥ పిక్క- లూరులు కాళ్ళు - పిల్లసేవకులచే
గ్రుద్దించుకొనుచుండెఁ - గొంతసేపు,
పాటకు ల్పలతేజఁ - బాడించుకొంచును
గొల్వు దీరిచియుండెఁ - గొంతసేపు,

హీలివు మీాఱంగ భాగ - వతుల మేల్వేసాల
　　　　వింత గన్గొనుచుండెఁ - గొంతసేపు,
మద్దెల మ్రోయంగ - గుద్దద్రిప్పుచు నాడు
　　　　నింతి గన్గొనుచుండెఁ - గొంతసేపు,
గీ॥ మంచ మెక్కి యొక్క తెలోడ - మదనకదన
మెంతయును జేయుచుండెను - గొంతసేపు,
తమలము మెసంగి పొగచుట్ట - ద్రాగెఁ గొంత
సే, పతం డంత నెం దేఁగె? - జెప్పరమ్మ॥

క॥ ఏ లంజెయింటి కేఁగెనొ?
యే లీలావతిని బలిమి - నెనయించెనొ? తా
నేలాగు మాయ మయ్యెను?
నీలాద్రినృపుండు కామి - నీలోలుఁ డహా! ॥

క॥ వేంకటశాస్త్రిల యజ్ఞము
పొంకము చూడంగ లేచి - పోయెనొ? లే దా
వంకఁ బులి మ్రింగి పోయెనొ?
జంక య్యెడిఁ జెప్ప రమ్మ - జవ్వనులారా!॥

సీ॥ ఇందుఁ దా వెల్వడి - యెందు వేంచేసెనో
　　　　మాసామి జూపరే - మ్రాఁకులార!
సన్నకసన్న నే - సకి గూడి యుండెనో
　　　　మా తేని జూపరే - మద్దులార!
వేఁపుల బట్టుక - వేఁటకుఁ బోయెనో
　　　　మా దొరఁ జూపరే - మడుఁగులార!
యిందఱ భ్రమియించి - యేటికిఁ బోయెనో
　　　　మా రాజుఁ జూపరే - జారులార;
గీ॥ మమ్మ్ము నేలిన నీలాద్రి - మనుజవిభుఁడు
పూలపాన్పుసఁ బెనునిద్ర - పోయిపోయి
లేచి యొక్కరుఁడును మాక - గోచరముగ
నెచ్చట నడంగెఁ జెప్పరే - పచ్చులార!॥

క॥ ఎల్లీ! మల్లీ! వల్లీ!
పుల్లీ! మా రాజుకూను - పోవక జావిగా
గొల్లెనకై రాఁడు గదా?
కల్లలు వలదింకఁ జెప్పు - గదరే వేగన్॥ 9

సుగంధి॥ నేలఱేఁడులార! మంచి - నేస్తులార! విక్రమా
భీలశూరులార! పిన్న - పెద్దలార! గుఱ్ఱవర
బూలబాన్పు డిగ్గి యేడఁ - బోయినాఁడొ చూడరే
నీలకాశ్యపీ వరుండు - నిన్న రేయి యొక్కఁడున్। 10

మ॥ అని గగ్గోలుగ వారు రోదనము సేయన్, నాయకుల్ గాయకుల్
చనవరుల్ గణికాజనంబు లనుజుల్ - సామంతులున్ మంత్రులున్
వివిశోకాకుల చిత్తులై కదిసి, త - ద్వృత్తాంత మాలించి, యా
యన నన్వేషము సేయఁ బోయిరి సమీ- పారణ్యమధ్యంబునన్ 11

క॥ గట్టుల దరిఁ, బుట్టల కడఁ,
జెట్టుల చెంగటను, జెఱువు - చెంతల, బలు పె
న్నుట్టల సందుల గొందులఁ,
బట్టుగఁ బ్రవహించు నేటి - పల్లము లందున్। 12

క॥ రోయుచు హాహా యని కూఁకలు
వేయుచు, హా! నీలభూప! విస్మయముగ నీ
వే యెడ కేఁగితొ? వెన రా
వే యనుచును మోఁదుకొనుచు - విహ్వలు లగుచున్। 13

క॥ మూఁగి అరయుంగ, నాతని
తోఁ గూడం జనిన వేఁట- తోరపుఁ గుక్కల్
సైగలు సేయుచు సాగగ
నా గతి గని చనిరి వార - లందఱు వెంటన్॥ 14

క॥ చని కనిరి చంద్రరేఖా
తను రూపవిలాసవిహ్వ - దగ్ధశరీరున్
ఘన చింతాభారుఁ నూ
తన జనిత దశావికారుఁ దన్నృపమారున్॥ 15

వ॥ ఇట్లు కనుంగొని సకల పరివారంబు నతనిం జుట్టుకొని యాక్రందనంబు సేయుచు నాశ్చర్యధుర్యమానసంబుతో నిట్లనిరి.

క॥ వాతము పట్టెనో? వనిఁ బెను
భూతము గొట్టెనో? మ ఱట్టి - పాడ గుట్టెనో? హా
హా! తెలియ దేమి మాయయొ
యీతేఁడు పడియున్న చంద - మెంచి కనంగన్॥ 17

సీ॥ బహుళద్విజద్రవ్య - భక్షణోద్భవ మహా
పాతకంబున నోరు - పడియె నొక్కొ?
కవిమాన్యహరణ దు - ష్కర్మ ప్రభూతాతి
కలుషంబుచే జిహ్వ - పలుకదొక్కొ?
పరసతీవ్రతభంగ - కరణప్రభవపంక
గతిదుర్బలాంగంబు - గదలదొక్కొ?
సుజనులఁ జెడఁ జూచు - చూడ్కిఁ జుట్టినకోలఁ
గడుఁగనుంగవ మూఁత - వడియెనొక్కొ?

గీ॥ నిరత నిజదాసికాజన - నికరములను
బలిమిమై పట్టపగలింటఁ - బట్టిమిగుల
సమరతులఁ దేలఁ బాడము దో - సమునొక్కొ?
నీలనరనాథుఁ డిట్లొంటి నేలఁగూలినాఁడు॥ 18

వ॥ అని మహాదుఃఖావేశంబున నిట్లనిరి. 19

సీ॥ కొలువు దీర్పవ దేమి - గురుతరతరుసార
భాసురలక్ష్మీవి - లాసమునను?
కూర్చుండవది యేమి - ఘుమఘుమామోదగుం
భితేసుచందనకాష్ఠ - పీఠమునను?
తేటి చూడవదేమి - దృఢతరలావణ్య
గణ్యపణ్యస్త్రీని - కాయములను?
పలుకరింపవ దేమి - బహువేషభాషాతి
బంధురాశ్రితబాలఁ - భాగవతుల?

గీ॥ నకట! నీలాద్రిరాజ! భో । గానురక్తి
మాని, యీ ఘోరకాంతార । మహిని బండఁ
గారణం బేమి? యేరిపైఁ । గాక పూని
తెగి యిటకు వచ్చి యిట్లు ని । ద్రించె దిపుడు॥ 20

క॥ కేళిభవనాంతర పరి
కీలితమల్లికలకాంత । కేవలశయ్యా
లోలుఁడవై యుండక యీ
నేలపై బడ నేల । నీల నృపాలా॥ 21

సీ॥ విజయరామక్షమా । విభుఁడు పిల్వఁగఁ బంచె
రాచరాజకుమార । లేచి రమ్మ
మెఱుకువాఁ డిదె పంది । నేసి మాంసము దెచ్చి
కాచుక యున్నాఁడు । లేచి రమ్మ
వేఁటకుక్కలఁ గాన్క । వెట్టి పంపిరి దొరల్
చూచివత్తువు గాని । లేచి రమ్మ
కొత్తపారావారు । కొలువంగ వచ్చిరి
రాచయేనుఁగుఁ గున్న! । లేచి రమ్మ

గీ॥ దాసి! యొక్కతె నీ పొందు । కాస చెంది
వేఁచియున్నది విషయింప । లేచి రమ్మ
సలుపుఁ గొల్పెడి పుంజు బూ । చులకు మందు
రాచికొన నీలనృప! వేగ । లేచిరమ్మ॥ 22

వ॥ అని మఱియును.

క॥ కదలఁడు పలుకఁడు ధాతువు
పదకరముల నుండఁ జూచి । బ్రతుకునో! లేదో!
బెదరకఁ జెప్పుమ దెట్లు
న్నదొ! యీతని కో ముడింబి । పరసాచార్యా! 23

గీ॥ అనిన, వాతఁడు దగఱ । కరిగి ధాతు
గతి పరీక్షించి, యితనికిఁ । గామరోగ

మంకురించిన, దీక విూరు । జంకు మాని
సరగ శిశిరోపచారముల్ । సలుప, లేచు॥ 24

క॥ అని చెప్పిన వా రందఱు
జనితామోదంబుతోడఁ । జల్లని పను లే
పునఁ జేయఁగ సమకట్టిరి
మనుజాధిపు చెంతఁ జేరి । మక్కువ విూఱన్ 25

క॥ పసుపును నూనెయుఁ గరపద
బిసరుహాముల రాచి, విసముఁ । బిండి శిరమునం
దిసు మంత గొఱిగి వడి నిడి,
వెసఁ జెవి వెల్లుల్లి యూద । వేగమె తెలిసెన్॥ 26

ఆ॥ వె॥ తెలిసి యస్సురనుచు । నలుదిక్కులను జూచి
సైగ సేయ, వారు । చల్ల గంజి
వంటకంబు బిసికి । వడి బోయ, మెల్లన
గుటుకు గుటుకు రనుచు । గ్రోలి సోలి॥ 27

క॥ తెప్పిఱి కూర్చుండి యతం
డప్పుడు తన చంద మెల్ల । నాప్తులతోడన్
గుప్పున నేకాంతంబున
జెప్పిన విని, లంజె యెంత । చేసె న టంచున్॥ 28

క॥ బొాక నాసి గడ్డ సెగయుచు
నకటా!" యీ నీలవిభుని । కంటించిన యిం
టికి నొంటికి హానిగదా?
ప్రకటంబుగ బురుగు లురలి । పడి చచ్చుగదా! 29

క॥ పెట్టుడు కట్టుడు కొట్టుడు,
గట్టిగ దల బోడిచేసి । గాడిదవిూదన్
కెట్టుడు, పురి వెడలంగా
గొట్టుడ" నిరి యందఱొకట । కోపమువిూఱన్॥ 30

వ॥ అప్పుడు నీలాద్రిభూమిపుండు. 31

ఆ॥ వె॥ దాని బట్టబూను। తజిబీజు గనుగొని
సాని నిల్లు సేయ। జనదు, నాకు,
గూర్మి మీఱ మీరు। కుస్తరిం చిటు తోడి
తెచ్చి కూర్పవలయు। నిశ్చయముగ॥ 32

క॥ తిల గొఱిగించుట కంటెన్
మొలగొఱిగించుటయె మేలు। ముగ్ధయగుట బల్
సలుపున కోర్వక యుంచిన
దిల విటులకు నింత భాగ్య। మేదీ జగతిన్ 33

క॥ సమమై రోమ రహితమై,
యమిత మృదుత్వంబు గలిగి। యశ్వత్థదళో
పమమై, స్నిగ్ధంబై, వెలు
పమరెడు భగ మిచ్చు భాగ్య। మందురు శాస్త్రుల్॥ 34

ఆ॥ వె॥ ఇన్ని లక్షణంబు। లెన్న దాని త్రికోణ
పాళి నుండు ననుచు। హాళి నాదు
నంతరాత్మ దోచె; । నయ్యది సౌభాగ్య
వతియె సుమ్ము, పెక్కు। వాక్కు లేల?॥ 35

ఆ॥ వె॥ దాని మోని తీరు, । దాని చన్నుల చెన్ను,
దాని మోము గోము, । దాని మోవి
కావి తీవి చెప్ప । గా మాకు శక్యమే?
రోమములు వడంకు । భీమ రాజ!॥ 36

క॥ సిద్ధాంతివి, పండితుడవు,
సద్ధర్ముండవును, నాకు। సఖుడ వెపుడు నే
నుద్ధతి దాని రమించెద?
శుద్ధగతిం జెప్పు శాంతి। సుబ్బయ్య మాకున్॥ 37

వ॥ అని పలుకునప్పుడు, పండితుండును నిష్ఠాగరిష్ఠుండును సుజ్ఞాననిపుణుండును హితుండును బ్రాహ్మణాగ్రగణ్యుండును శాంతుండును సకల జన సమ్మతుండును జతురుండును బ్రయాగవంశోత్తంసుండును, నగు బాపన్న, యాపన్నుండై యీ పగిది వాపోవుచు

గన్నులు కెంపై చదువున్న యా నీలాద్రిమన్ను జేనిం గనుంగొని, విషయవిసంభ్రమగాంభీర్యంబులు గుంభింప గంభీర భాషణంబుల మెల్ల మెల్లన యిట్లనియె. 38

క॥ పరనారీ సోదరుఁడవు,
పరతత్త్వవిశారదుఁడవు, । బహురాజసభాం
తరనుతకీర్తివి, వేశ్యా
తరుణీమైథునము సేయఁ దలంపఁ దగునే? 39

సీ॥ చెఱువు చేసితివిగా । చెలఁగి బాడవ క్రింద
సద్రాజు లెన్న న । ముద్రముగను,
వనము నిల్పితివిగా । వర్ణింప రాకుండ
వీఁక నరట్లకు । ప్పాక నడుమ
మాన్య మిచ్చితిగా । మహిమ మూలంబున
శాంతి సుబ్బయ్యకు । క్షుద్రభూమి
నా కిచ్చితివిగదా । నాలుగైదు వర్షాలు
కేళిలగతిని వ । రాశనముగ
గీ॥ వివిధసంగ్రామ జయరామ । విజయరామ
రాజకరుణాకటాక్ష ని । రవ్యాజలబ్ధ
సకలసామ్రాజ్య ఖనివి; నీ । వకట! యొక్క
పుప్పి భోగపులంజెకై । పోగులఁ దగునె?॥ 40

క॥ ఇల్లును నొళ్ళును గుల్లగు,
బెల్లడరెడు రాజ్యలక్ష్మి । పెంపు హరించున్
గుల్లాపు సానిదానిన్
మళ్ళతనితమిఁ గోరి నీవు । మఱి రతి సలుపన్॥ 41

క॥ వద్దుసుమీ, యిది కూడని
పద్దుసుమీ, నాదు మాట । పాలించితివా
ముద్దుసుమీ యా సానిది
మొద్దుసుమీ దాని దెంగు । మోహం బేలా॥ 42

క॥ జగ్గకవిరాజు చేతం
బగ్గెయు సిరి వోవఁ దిట్లు - వడితివి, చంద్రిన్
మగ్గము వెట్టిన, మొదలే
నెగ్గవరయో! నీలభూప! - నృపసుమచాపా॥ 43

వ॥ అప్పుడ ప్పలుకులు విని కటకటం బడి కటమదరఁ బండ్లు పటపటం గొఱికి చటులక్రోధకుటిలారుణలోచనుండై తదీయ ప్రధాన ప్రధానుం డగు నాదు త్రి భీమనామమంత్రి యతని కిట్లనియె.

క॥ ప్రభుచిత్త మెవ్విధంబున
బ్రభవించునో యట్లె నీవుఁ - బలుకక వడి ని
ట్లు భయము మాని పలికెదవు
సభలో వారెల్లఁ గడు న - సహ్యత పడఁగన్॥ 45

క॥ ఓంభూలు చేసికొంచును
జంభంబులు గొట్టుకొనుచు - జడమతి నశుభా
రంభము లరయుచుఁ దిరిగెడి
దంభపు విప్రునకు నీకుఁ - దగ దిది చనుమా॥ 46

ఆ॥ వె॥ పప్పుదప్పళంబు - లొప్పు దప్పొప్పులు
సెప్పుకొంచుఁ దడక - విప్పుకొంచుఁ
జదువుకొంచుఁ దిరుగ - ఛాందసుల్ మీరలు
రాచకార్యములకు - రాఁగఁ దగునె?॥ 47

క॥ కైశ్యం బేలా విధవకు?
వైశ్యునకున్ సమర విజయ - వాంఛల వేలా?
వశ్య యయి కులికి పెఁ బడు
వేశ్యాగతి సుఖము వేద వేద్యున కేలా॥ 48

వ॥ అనిన నమ్మంత్రిజన పుంగవున కాతఁ డిట్లనియె. 49

క॥ నిష్ఠాహీనుండవు, ఘన
నిష్ఠురమాయాప్రలాప - నిపుణుఁడ, వీవే
జేష్ఠ వితనిని నియోగి
జేష్ఠుల లోపలను జేర్చి - చెప్పఁగ నేలా॥ 50

క॥ తిరుమణియు దులసిపేరులు
తిరువారాధనయు బెద్ద - తిరుగూడ వెన్కా
ధరించి ముష్టి కిప్పుడె
తిరలుము మంత్రాంగ ముడిగి -దాసరి వగుచున్॥ 51

గీ॥ బంధుడును బండితును గూర - పాటిరాయ
మంత్రివర్యుం, డతని దోలు - మడత బెట్టి
కొట్టి సన్యాసి జేసితి, - విట్టివాడ
వితని గుల శేఖరుని జేయు- టెంత నీకు!॥ 52

సీ॥ ఇయ్యనీయవుగదా - యెంత సత్కవి వచ్చి
ప్రస్తుతించిన బూట - బత్తెమైన
నుండనియ్యవుగదా - చండపండిత రాజ
మండలంబును సభా - మంటపమున
నిల్వనీయవుగదా - నిమిషమాత్రం బైన
నాశీర్వదించు ధ రామరులను
చూడనీయవుగదా - వేడుకతో బాడు
గానవిద్యాప్రౌఢ - గాయకులను

గీ॥ కూసుమతిమూరరతుడనై - కులము విడిచి
తిరుగు నీ విందు జేరి మం - త్రిత్వ మూని
త్రిప్పు, నీలాద్రిరా జిట్లు - మొప్పె యరయ్యో,
భీకర వ్యాజ! యాదుర్రి - భీమరాజ!॥ 53

శా॥ సామం బేమియు లేదు, సాంత్వనవచ- స్సందర్భముగ్గా నా స్త్రీందు
రాగిమణ్యం బధికంబు, కాముకతయు -గ్గాపట్య ము న్హెచ్చుగా,
భీమామాత్యుండ వంచుబల్కు-దురు ని - నృథ్విగా యథార్థంబహో
నీ మంత్రాంగంబుచేత, నేడు చెడియెన్ - నీలాద్రిరాజెంతయున్॥

క॥ గణిక శ్రేష్ఠుడ వయ్యో!
గణికాంగన హొంను రాజు - గారికి దగ దం
చణుమాత్రము జెప్పవు, నీ
గుణము తెలిసివచ్చె, బుద్ధి - కుశలుడవు భళీ॥ 5

క॥ అని వా రిరువురు నిటువలె
ఘనఘనరవసదృశనాద ॥ గద్గదగళులై
కినుక వివాదింపంగా
విని చింతలపాటి నీల । విభుఁ డి ట్లనియెన్॥ 56

క॥ మీ రేటికి వాదించెద?
రూరక యుండుండు, చెలిమి । యొప్పారంగా
గౌరవమున నా మది గల
యీరాటము దీర్ప బాప । డసమర్థుఁడుగా?॥ 57

క॥ రతి చింత చేత నిప్పుడు
మతిపోయిన రీతి నుండు । మాకున్ సుద్దుల్
హితమతి జెప్పెదు, పోపో!
పతిచిత్త మెఱుంగ లేవు । బాపడ వయ్యున్॥ 58

వ॥ అని స్త్రీయతనిమీద రోషసంఘటితచిత్తుం డగుట గనుం
గొని తత్సన్నిధి గల వార లేగుమనిన నతం డరిగె నంత భీమరాజుం
జూచి యేకాంతంబున ని ట్లనియె. 59

క॥ బావ డని నేస్తు డనియును
నోపిక జేసితిని గాని । యొదుటను జుమ్మా
పాపమున కోడ కిమ్మయి
బాపన్నను భీమరాజ । పటు కోపమునన్॥ 60

వ॥ అనిన భీమరా జతని కిట్లనియె. 61

క॥ అదనైన బంది బోడవవో
యెదురించు పులిని బోడవో । యేన్గు బోడవవో
కదనమున శత్రు బోడవవో
వదరుచు నెదురాడు నట్టి । పారు బోడవవో॥ 62

క॥ అని భీమరాజు పలికిన
విని మనమున సంతసించి । వేడుకతో ని
ట్లనియెను జంద్రిని వేగం
బనుకూలము సేయ కున్న । హా! యెట్లోర్తుఁగా॥ 68

ఉ॥ కోకిలకీరశారికల । కూకలకుఁ గలహంసకేకినీ
భీకరనిర్భరార్భటికి । బెగ్గిలితిఁ, మఱి చెప్ప నోప, నెం
దాక సహించువాఁడ, వెస । దాని త్రికోణము దెచ్చి చూపుమా
నా కెదలోని మన్మథక । నద్ఘన పావకతాప మాఱఁగన్॥ 64

గీ॥ మఱి విచారింప నది యాఁడి । మళ్ళ వేంక
టాభిధానత్రిజాపతి । యంశ బుట్టె,
సకలరతిబంధచాతుర్య । సరణి గనియె,
పూని వర్ణింప దాలి కే । సాని సవతు?॥ 65

క॥ కావున వేంకటశాస్త్రికి
నా వల పెఱుఁగంగ జెప్పి । నను, నాతకు తా
నావలి పని సమకూర్చును
వేవేగమె భీమరాజ! । విచ్చేయ వయా॥ 66

వ॥ అని చెప్పి.

చ॥ పనిచిన, నాత డేగి కని । భంజితనీలతరాజకాయసం
జనితకరోటికూటము వ । సాసఘృతప్లుతసత్పలాశమాం
ససికరవర్ధమానవిల । సత్పటువహ్నిశిఖాప్రభాటమ
త్యనుపమమంత్రతంత్రకర । యాజకఝాటము యజ్ఞవాటముఁ

క॥ కనుంగొని తచ్ఛాలాంతర
మున దత్తుఁడు బోతె యజ్ఞ । ము గ్రంబున దా
నొనరించు వేంకటముఖిఁ
జనవున గని రాజకార్య । సంగతి దెలిపెన్॥ 6

క॥ తెలిపిన, మఖి యత్యంతము
బులుపు వొసఁగు, భీమంత్రి । పుంగవ! వెస దా
దలచిన పని సమకూర్తును
జెలిమి వెలయు, నీ ముఖంబు । చెల్లిన పిదపన్॥ 6

క॥ దాతయు దైవము నేతయు
నే తీరున గన్న నతడే । యెప్పుడు గానన్

నీతోడు, భీమరాజా!
యాతని పనిసేయు టుచిత । మగుఁ గద మాకున్॥ 70

క॥ అని రాజుగారి దంతయు
వినయంబునఁ దెలుపు మనుచు । వేఁడిన, నతడున్
జని యట్ల చెప్ప, నీలా
వని విభుడుఁ గుడారమునను । వనరుచునుండెన్॥ 71

వ॥ అనంతరంబున నయ్యారామద్రావిడ బాడబాగ్రగణ్యుండగు వేంకటసోమపీథి నిరతపర్యుషితాన్నదాన విధానసంక్రుద్ధసుప్రసిద్ధవృద్ధభూమిసురవారానివారితభూరితరదారుణభాషా విశేష దూషితంబును, ప్రచండతర చండాలసరోవర పరిసర పరికల్పితానల్పవిశాలశాలాతటతటులకుటిలాచ్ఛమత్స్య పుచ్ఛాచ్ఛాదిత కృపీట సంపాద్యమానాహీనపురోడాశ ప్రముఖాయోగ్యవస్తుయాగ భాగానురాగా రహితవిహిత మహితబృందారకర బృందంబును, యథావిధివన్నిర్ధారిత దక్షిణాక్షీణ పదార్థవంచనాగుణనిరస్తోత్సాహసాహసధావన్మహాసోమయాజి విరాజితంబును, జామాత్యమూర్ఖమహా కఠినవాక్యతర్జనభర్జనపలాయిత సకల దేశసమాగతవివిధవిప్రప్రకరంబును, పరమపరిహాసక పరికల్పిత స్వచ్ఛచ్ఛాగ నాదామోదిత వేదితలాంతరపరివర్తిత ధూర్తపండిత పామరజనసమూహంబును, బ్రాహ్మణార్థ సంపాదితబహుళసత్ఫలశాక పాకభక్ష్యభోజ్యదధిఘృతగుడాదిక వస్తుస్తోమచౌర్యక్రియాకౌశలయాతాయాతతాయి శ్రేష్ఠకుమార నారాయణశాస్త్రి విశ్రుతంబును, సంభావనా సంభ్రమాలోక నార్థసమాగతవితతవారాంగనాభుజంగ పుంగవశృంగారకేళీగృహాయమానశాలాసమీపప్రదీపవిశాలకాయమాన నికాయంబును, విపులాపూపశరావోపమానపీనోపస్థాస్థలవికీర్ణాస్తోకానేక దీర్ఘతరశ్యామలకోమలరోమస్తోమోద్ఘాటనపాటవ ప్రోల్లసద్బాల విధవావిరాజితాంతర్గేహంబును, విదార్యమాణపశువిసరకళేబర సంజనితఘనతరక్షరితక్షతజ ప్రవాహ బిందుసందోహాగ్రసనవ్యసన సంభ్రమ భ్రమదభ్రభ్రశుభ్రగృధ్రకాకఘూక కంక కాలేయక గనయుగోమాయు ప్రముఖ వన్యఖగమృగజాలకోలాహల బధిరీకృత జనసమూహంబును, పరమ

నిర్భర నిర్భాగ్య దామోదర దురోదర మృగయావినోదామోద ఖేల
న్నీలాద్రినృపాల బాలిశదుష్కృతకరాగ్ర సమర్పిత యాగఫలదానధారా
పూరంబునుంగా, క్రతువు సమాప్తంబు గావించి, "జన్నంబు బన్నంబు
లేకుండం గడతేఱె, మదీయ పుత్త్రియు నిజముఖకళా విలాస తిర
స్కృత చంద్రరేఖ యగు చంద్రరేఖను, గోమలాలంకార భవ్య
యగు నా కావ్య కన్యకనుము న్నుత్తముం డగు నీలాద్రి నృపుండు
వరుం డయ్యెను సమయంబు నయ్యె; మామకీనభాగ్య మహిమంబు
చెప్పఁ దరంబె?" యని సంతుష్టాంతరంగుండై చని చని 72

సీ॥ పూతిగంధాధార । పుంఖిత డిండీర
భరితమై శేముషిం । భ్రవజంబు
గ్రామసూకరిమాంస । ఖండతోరణవార
కంక వాయసగృధ్ర । సంకులంబు
మేదురఖాదనా । మోద సంపాదిత
తామ్రచూడాసమ్యా । తటతలంబు
రతిరాజసంగరో । త్థితపిద్గజనశుక్ల
మూత్రార్ద్రగేహాళీ । చిత్రితంబు
గీ॥ విటవిటీజనసంధాన । విహితవచన
నిచయ రచనా నిపుణకుట్ట । నీ సహాయ
కరణ కారణ కౌలేయ । కంబు; వేంక
టాభిధానాతినీచ వే । శ్యాలయంబు॥ 73

క॥ ఇటు నటుఁ గనుఁగొని లోనికి
లోటలోటఁ జని మంచ మెక్కి । లోలత నది త
త్తటమునఁ గూర్చుండిన్న, న
కుటిలాత్ముఁడు కౌఁగలించు । కొని యి ట్లనియెన్॥ 74

తే॥ గీ॥ ఎంత భాగ్యంబు చేసితి । మిరువురమును!
కాసు విడకుండ యజ్ఞంబు । కలిగెఁ; జంద్ర
రేఖను దలఁచి నీలాద్రి । ఱేఁడు మిగుల
మోహితుం డయ్యె, భాగ్య మా । మోద మొదవె॥ 75

క॥ నీలాద్రి రాజు నిక్కలి
తాళక కృశియించె విరహ । దహనముచే, నీ
వేళం జచ్చును, వేగం
బాలోలతఁ జంద్రి నంపు । మాతని కడకున్॥ 76

తే॥ గీ॥ పూలమ్రాఁకులు నీవు నీ । పుత్త్రికయును
చూచువల్ల మెఱింగి బొ । జుగుల వలపు
వెల్లి గొలుపుచు బలువుగ । విత్తమెల్ల
లాగుదురు, ధాత్రి నీవంటి । లంజె లేరి?॥ 77

తే॥ గీ॥ నేఁడు నీ కల్లుఁడా యెను । నీలనృపుఁడు
కూఁతురును నీవు నేనును । గొదవ లేని
సిరులఁ బొదలెద మింక, నీ । చిన్నదానిఁ
గడఁక గై సేయు, మని చంద్రి । గాంచిపలికె॥ 78

తే॥ గీ॥ బాలరో! నీవు మిగుల సౌ । భాగ్యవతివి
యొక బొజుఁగు వోవ మఱి యొక్కఁ । డు త్తముండు
దొరకె, నీలాద్రిరాజు స । చ్చరితుఁ డిపుడు
నిన్ను గోరి పిలువనంపె, । నేఁడు నీవు॥ 79

క॥ ఏలాగున నలయించెదో?
యేలాగున నీలవిభుని । వలయించెదో? మ
మ్మేలాగున రక్షించెదొ
బోలెఁ దెగడు నీదు భగము । పుణ్యముచేతన్॥ 80

వ॥ అనిన చంద్ర రేఖ యిట్లనియె. 81

సీ॥ చూపుకోపులచేత । జుంబనంబులచేత
దంతక్షత నఖక్ష । తములచేత
తాడనంబులచేత । బీడనంబులచేత
గాఢపరీరంభ । కలనచేత
నుపరతిగతులచే । గపట వాక్యములచే
దాంబూలదాన వి । ధ ములచేత

కలపంబుఁబూతచేఁ । గారవింపులచేత
గాన నాట్యప్రసం । గములచేత
గీ॥ మందు మంత్రంబులనునీల । మనుజవరుని
లోలుగావించి కలధనం । బోలి లాగి
పిదప జోగిగాఁ గావించి । డించి
తెత్తు మీసన్నిధికి నాప్ర । తిజ్ఞ వినుఁడు॥ 82
ఆ॥ వె॥ దొడ్డదొడ్డ తురక । బిడ్డల నాతోడ
లందు నిరకఁ బట్టి । యడుగునె తెఁ
బెట్టి లోలుఁ జేసి । వెట్టివానిగఁ జేతు,
నీలనృపుఁడు నాకుఁ । జాల గలఁడె॥ 83
తే॥ గీ॥ అనిన, నీవంతనేర్పరి । వగుదువమ్మ!
లెమ్మ! ముస్తీబు గమ్మ, శ్రీ । ఘ్రమ్ముగాను
బొమ్మ యాతనితమిఁ దీర్పఁ । గమ్మ విల్తు
చేతిబంగరుబొమ్మ! యో । చిన్నకొమ్మ॥ 84
క॥ నావుడల చంద్రి యప్పుడు
భావం బలరార లేచి । పరిపరిగతులన్
వేవేగఁ జేయ దొడగె
గేవలశృంగార మొడలఁ । గీలుకొనంగన్ 85
క॥ నీలాద్రిరాజుమోమున
గ్రాలెడుగడ్డంబు రీతిఁ । గనఁ పట్టి మహా
స్థూలోపస్థ భాసా
భీలతనూరుహము లన్ని । బిరబిర బెతికెన్॥ 86
క॥ ఆతని పెనుబాలీసుల
భాతిన్ గడుహేండవు లగుచుఁ । బ్రబలు కుచము లం
దాతత మలయాచలసం
జాతసుగంధంబు మిగుల । జానుగ నలఁదెన్॥ 87
క॥ భుగభుగసుగంధబంధుర
మగుచుండెడు దూప మిడియె । నానందమునన్

నిగనిగనీలెడు తన ఘన
భగదేవత కాత్మవాంఛ ♦ ఫలియించుటకున్॥ 88
ఆ॥ వె॥ గోత్రబొమ్మకంటె ♦ నెత్రనై చిత్రలో
కుత్రవెంద్రుకలను ♦ గూడ దువ్వి
తొత్రకొప్పువెట్టి ♦ నత్రుమీదను జాల
విత్రవీగుకొంచు ♦ బిత్రబిగియ॥ 89
హరిమొగము దెగడు మొగమున
హరిదళమును తళముగాఁగ ♦ నలది మహాసిం
ధురతర నేత్రయుగంబున
గరమరుదారంగ మందు ♦ కాటుక వెట్టెన్॥ 90
క॥ సత్తికి సింగారించిన
యిత్తడి సొమ్ములనుబోలి ♦ మెస గగ మేనన్
బుత్తడిసొమ్ములు తన కా
పత్తారణకారణముగ ♦ బాగుగ దాల్చెన్॥ 91
క॥ కంచెలలోపల గట్టి బి
గించెన్ జనుగట్టుదోయి ♦ గిరినాగులనా
డించక హితుండికుడు వడి
వంచనతో బెట్టినట్టి ♦ వైఖరిదోపన్॥ 92
క॥ ఈలీల నలంకృతయై
యాలోల వెలింగినప్పు ♦ డాశ్చర్యముగా
నీలాద్రి రాజు బట్టం
బోలోలత మెరయు వెద్ద ♦ భూతమొ యనగన్॥ 93
ఉ॥ అప్పుడు సోమయాజులు త ♦ దాకృతి వేంకటసానియుక్తుడై
తెప్పలుమోడ్చ కర్మిలి నె ♦ ఱింగని, కూతుర! నీకు దుల్యయా
నొప్పులకుప్ప నిప్పుడమి ♦ నొక్కెడ జూడము, లోలవయ్యు, బా
గొప్పెడు బాలలీల గడు ♦ నూనితి మేల్బళి! యంచు మెచ్చగన్
క॥ నీలాద్రిరాజు వార
స్త్రీలోలుం డయ్యె నింక ♦ జెడి వైతరిణిన్

గూలు నిటు లనుచు దెల్పెడి
బోలిక సంభోధి గ్రుంకె। బ్రొద్దు రయమునన్॥ 95

క॥ అవకారి నీలభూపతి
యుపయశ మల విష్టపముల। నలమె ననంగా
విపుల మగు కటికిచీకటి
విపులాస్థలి సంబరమున। విప్పగ గప్పెన్॥ 96

శా॥ అంతన్, దారలు దోచె నంబరమునం। దా నీలభూపాధముం
డెంతే జంద్రిని గూడ దత్తనువునం। దింపైన సందీయ క
త్యంతంబున్ రసపాకు- లిల్లువాడమున్। దథ్యం బటంచున్ నభ
కాంతారత్నము దెల్పెనో యన మహా। గాఢాతిధౌతచ్ఛలిన్॥ 97

ఆ॥ వె॥ తాను జంద్రరేఖ। నా నిసంగుడు నంచు
పాని పుప్పితొత్తు। లోననుబ్బ,
దాని నేతునంచు। దా గోపమున వచ్చె
నో యనంగ జంద్రు। డుదితుడయ్యె॥ 98

వ॥ అయ్యవసరంబున

ఉ॥ వేంకటసోమయాజియును। వేంకటసానియు శ్రద్ధులై, కడున్
బొంకపుమాటలున్ వగలు। బుద్ధులు దద్దయు జెప్పుకొంచులో
గొంకక నీలభూవిభుని। గొల్లెనలోనికి దాని దూర్చి పూ
కంకటి చెంగట న్నిలుప। గన్గొని యానరపుండు వేడుకన్॥ 10

ఉ॥ దిగ్గున లేచి దండ మిడి। ధీవర! యజ్ఞము జేసినావు మున్
బగ్గెగ, మేము మన్మథవి। పద్దశనుండి తొలంగనిప్పుడీ
సిగ్గతికన్నె దార్చితివి,। చెప్పగ శక్యమ నీ ప్రభావ? మీ
వగ్గివిగాక బాపడవె। యారయ వేంకటసోమపీథిరో॥ 10

ఆ॥ వె॥ యెన్దమానసుడవు,। యేదాంతడదువు, సో
మాదుగుడవు, నీవు। మామ నైతి;
మాకు బున్నె మెలమ్మి జే కూతె నా! చంద్ర
రేఖ మీాలు చంద్ర। రేఖవలన॥ 10

క॥ నాథుఁడు నత డిట్లనియెను,
దేవా! తావక కటాక్ష । దృష్టివలన నే
కావించితి క్రతుః; విపు డిది
నీవన్నియ జూచి వలచె । నీలనృపాలా॥ 103

సీ॥ కైశ్యంబు కందంబు, । ఘనగోధిచంద్రమః
ఖండంబు, భ్రూద్వంద్వ । కము ధనస్సు,
చక్షుస్సులు చకోర । పక్షు, లోష్ఠంబు పీ
యూష సరస్సు, ప । యోధరములు
మాతంగకుంభముల్, । మలినరోమాళి పి
పీలికాశ్రేణి; గం । భీరనాభి
విషనిధి, కటి మహా । విపులసువేది, ప
త్తామరసంబు, మ । దన సదనము
గీ॥ పాండురాశ్వత్థభూరుహ । పత్ర, మిట్టి
సరస సౌందర్యవతి యగు । చంద్రరేఖ
నీకు దొరకెను, సంభోగ । విహితలీల
దక్కఁ నేలుము నీలాద్రి । ధరణిపాల॥ 104

ఆ॥ వె॥ దీని తల్లి యీమె । నా నేస్తురాలు, మే
మిరువురమును నీకు । హితుల, మెట్లు
సాకెదవో? యటంచు । జంద్రిహస్తము దెచ్చి
యాతని చేత నుంచి । యప్పగించి॥ 105

క॥ ముప్పదియౌ తేండ్లది, ముం
దెప్పుడు నొక్కరుని బొంద । దేలాగున నీ
విప్పుడు దివుకొనిమెదో?
మెప్పితనము మాన్పవలయు । ముందఱ పనిలో॥ 106

వ॥ అని మఱియును

శా॥ కం. పేపారెడు మంచిగంధమును బు । క్కా క్రొత్తపన్నీరు క
ప్రంపున్వక్కలు నాకులుం దబుకుతో । బర్యంక మ్మొ దుంచి తా

దంపత్యోశ్చిరకాలభోగ్య మను వృ । త్తంబుల్ మహాపస్వరం
బింపారన్ బఠియించి వేంకటమనీ । షీంద్రుండు మోదంబునన్॥

శా॥ తారామార్గము జూచి మంగళముహూ । ర్తంబిప్పు డే తెంచెగా?
యో రాజాగ్రణి! పుస్తెకట్టుమిక జా । గూనంగ నేలా? ధ్రువం
తే రాజా వరుణో యటంచు నుడువన్, । దేజంబు దీపింప ద
న్నారీకంఠమునన్॥ ఘటించెను సువ । ర్ణ ప్రస్ఫూరత్సూత్రమున్॥ 109

క॥ తలబ్రాలు నోయ నవి జల
జలజాల్కని మదనసదన । స్నిగ్ధసలిప్తె
బాలిచెను భావిసురతసం
కలి తేంద్రియ మిట్లుపెని । గప్పు ననుగతిన్॥ 110

వ॥ అనంతరంబున వేంకటశాస్త్రి యిట్లనియె. 111

శ్లో॥ యభస్వపుష్పిణీం చంద్రరేఖామ్ముఖీమిమాం
చంద్రరేఖాం బగవతీం త్వం నీలాద్రి ప్రజాపతే 112

శ్లో॥ త్వన్మందిరే బహుళ కాంచనసిద్ధిరస్తు
వంశాభివృద్ధి రధి కాస్తు శివారవోఽస్తు
బలార్కకోటిరుచి రస్తు మలేత రాస్య!
నీలాద్రిపుణ్యజనవర్య హరిప్రసాదాత్॥ 113

వ॥ అని యాశీర్వదించి యిట్లనియె. 114

క॥ స్మరమందిరాంగణంబున
కరదంతక్షతము లుంచి । గాఢరతుల భీ
కరభంగి జేయ కిప్పుడు
తురతుర న వ్వెనుక మెల్ల । ద్రోయగ వలయున్॥ 115

ఆ॥ వె॥ ఆకు పోక వెట్టి । లోకువగా బట్టి
పూకు మెల్ల నిమిరి । నూకవలయు,
డాక జేసి వేగ । దాకంగ బో వద్దు,
నీకు దక్కె జంద్రి । నీల భూప॥ 116

వ॥ అప్పుడు వేంకటసాని యిట్లనియె. 117

క॥ బాలసుమీ, గోలసుమీ,
బేలసుమీ, గాథరతులఁ । బెంపేదఁ గడున్
బోలింపక తూలింపక
పాలింపుము, చంద్రి! నీవు । పాలమ్యె నిఁకన్ 118

క॥ డా సిందు విడెము మరుచే
గాసిండ్గ్రఅక మున్ను । గా మచ్చికఁగా
జే సిందు హొమ్ము పిదపన్
నీ సీఁతల కెల్ల నోర్చు । నీలనృపాలా॥ 119

వ॥ అని చంద్రరేఖం జూచి యిట్లనియె, 120

క॥ సచ్చోఁడా? వబ్బి వీతఁడు
మెచ్చమునకు సచ్చమునకు । యిచ్చలయిడిగా
యిచ్చును, హెచ్చుగఁ గొలువుము,
సచ్చు యిటుల సేరబోక । సందరలేకా॥? 121

క॥ దేవేరిఁ గేరుదవు స
ద్భావంబున నితఁడు చేతఁ । బట్టిన నీ, వో
పూవుంబోఁడిరో! విటసం
భావనపైదలపు విడిచి । బత్తి గొలువుమా॥ 122

సీ॥ పాటపాడు మటన్న । బాడక యెలు గెత్తి
పదిఱరోదనము చే । సెదవు సుమ్మ,
కాల్లొత్తు మని వేడ । గడువడి నొత్తక
నెదురొత్తమని పలి । కెదవు సుమ్మ,
తములమంది మ్మన్న । దమి నీక క్రమ్మఱ
నా కిమ్మటంచు బె । నగెదు సుమ్మ
రతికిరమ్మని పిల్వ । రాగిల్లి డాయక
యెదమున గడకు జో । యెదవు సుమ్మ,

ఆ॥ వె॥ తురకదుండి గాడు, । దూదేకులియుగాడు,
పసువులవాడు గాడు । బట్టుగాడు,

మనల నేలునట్టి । మనుజనాథుఁ డితండు
సెప్పినట్లునీవు । సేయు చంద్రి॥ 123

వ॥ నావుడు నతం డిట్లనియె. 124

ఉ॥ పుత్తడికీలుబొమ్మ యనఁ । బోలెఁడు మోని చందిరిన్
హత్తఁగఁ దోడితెచ్చి విర । హార్తి హరింపఁగ జేసినావు
కుత్తమభూషణాంబరస । ముత్కర మిచ్చెద వేగ నందు,మో
యత్త! వలగ్ననిర్జితవి । యత్తల వేంకటసాని జానుగన్ 125

క॥ అన నవ్వుచు వారిద్దరు
జని రంతట నీలవిభుఁడుఁ । జంద్రిని గని నూ
తన మదనకేళిఁ దేలెద
నని లోపల మోహ మొదవి । హస్తము పట్టన్॥ 126

క॥ తలపంచి పట్టుకంకటి
గల దండము పట్టి వదలఁ । గా నొల్లక తా
వెలవెలఁ బోవుచు సిగ్గుం
గల బాలిక వోలెఁ బెనఁగఁగా నాతండున్॥ 127

ఉ॥ ముగంటికుచ్చు పట్టుకొని । మోహమునన్ దనశయ్యఁ జేర్చి వా
రాంగన వింత సిగ్గువడ । నర్హ మే? యొందఱఁ జిక్కఁ బెట్టితో
దొంగతనంపు టీ నగలు । క్రోచి హసన్ముఖ వయ్యెఁ గౌఁగిటన్
లొంగఁగ బట్టి నన్ను రతి । లోలువిఁ జేయుము నీకు మ్రొక్కెదన్

ఉ॥ చంద్రుఁడు మింట నంటి సర । సంబుగ నగ్నికరాళవిస్ఫుర
చ్చంద్రికఁగా యఁజొచ్చె సుమ । చాపుఁడు బాణము లేయఁజొచ్చెనో
చంద్రి! విలాసవిభ్రమవి । శాలకళారసలీల మీఱఁగా
సాంద్రకృపాకటాక్షమునఁ । జక్కఁగ గన్గొని కోర్కెఁ దీర్పుమా

సీ॥ సకలభాగ్యము లిత్తు । చక్కెర కెమ్మోవి
చవులు చూపింపవే । చంద్రరేఖ!
శంబరాంతకు చేతి శరముల కోర్వను
జక్కఁ గౌఁగిట డాఁచు । చంద్రరేఖ!

చల మేల పూనెదు? । వలపు నిల్పఁగఁ జాలఁ
జన్ను లంటఁగ నిమ్ము । చంద్రరేఖ!
తాళఁజాలను నీదు । కాలికి మ్రొక్కెద
స్మరమందిరము జూపు । చంద్రరేఖ!

గీ॥ కడకుఁ బోవక నెమ్మోము । ముద్దుఁగొనక
సిగ్గు విడినాఁడి ననుఁ గటా । క్షించి నీవు
కన్నెపాయంపు రతికేళిఁ । గలియనిమ్ము
జాగు సేయక కపటపుఁ । జంద్రరేఖ! 130

క॥ నీకున్ దాస్యము చేసెద,
నాకున్ గల ధన మొసంగి, । నానాగతులన్
బైకొని రతి నన్నేలుము
ప్రాకటముగఁ జంద్రసాని! । పల్లవపాణీ॥ 131

చ॥ సిగ విడి జాఱ, మోముపయిఁ । జెమ్మటబిందువు లూర, గబ్బిచ
న్నొగడలు నిక్కి దేఱ, దెగి । ముత్తెఁపుపేరులు శయ్యఁ జేరఁగా,
భగమతిసార మూర, జల । పంక కళంకత జిలువారఁగా
వగఁ బురుషాయితంబున న । వశ్యము నేలుము చంద్రరేఖరో!

క॥ నా విని శరావసన్నిభ
కేవల సుస్నిగ్ధమదన । గృహము చెమర్పం
గా వాలు బెళుకు జూపులఁ
దా వలనుగ నతని మోము । తప్పక చూచెన్ 133

క॥ ఇటువలెఁ జూచిన నాతఁడు
లిటుకున నిదె సమయ మనుచుఁ । దమిదీరఁగఁ గౌఁ
గిట నొత్తి మోవి మధు వటు
గుటుకు గుటుకు రనుచుఁ గసుప్తు । కొలఁదిన్ గ్రోలెన్॥

సీ॥ బుడ్డికుండలవంటి । బుగ్గలు చుంబించి,
గొజ్జబొచ్చును గేరు । కురులు నిమిరి,
కప్పచిప్పలవంటి । కన్నులు ముద్దాడి,
యూద బొడ్డున కరం । బూది నిలిపి,

కాలిమిత్తులఁ బోలు । కుచములు పీడించి.
మరగాళ్ళఁ బెగడెడు । కరములంటి,
కొంగకంఠమువంటి । కుతుక గోరులనించి,
పులిబోను బోలెడి । పూకు చమిరి,
గీ॥ వెడద కుంచములో వ్రేలు । వెట్టినట్లు
యోనిలో గామదండము । నొత్తి దూర్చి
వెనుకకును ముంగలికి నూగు । కొనుచు నీల
ధారుణీశుఁడుఁవడి వడి । దాఁక నదియు॥ 135
క॥ మును నల్లమందు మాజుము
తిని యున్నది గాన మేను । తిమ్మిరిగొని యా
తని తాకుఁలకుఁ జలించక
తన నేరుపుకోపు జూప । దలచి కడంకన్ 136
క॥ భగము వికసింప జేయుచు
బిగ బట్టుచు లోన జార న । ఖేద్యంబుగ ద
వ్వగ ద్రోయుచు బెణకించుచు
బిగితొడలం జుట్టి పట్టి ॥ బిట్టలరించెన్॥ 137
సీ॥ పారదోపమవీర్య । ధారపతిత భగంబు
స్తనచర్మభస్త్రికా । తాండవంబు
కక్షప్రదేశ ని । ర్గతఘర్మ సలిలంబు
చక్రక్రమచపేట । చాలనంబు
భూరితరాపాన । మారుతోద్ధూతంబు
ఘన దేహ దుర్గంధ । గంధిలంబు
శునకబంధవిశేష । వినమితమేఢ్రంబు
క్రీడారచితపాద । తాడనంబు
గీ॥ గార్దభస్వరనిస్సర । ద్గ్రామ్యవచన
ముఖితరోదనజలపూర । తానసంబు
చంద్రరేఖాభిధానవే । శ్యానలాస్య
ప్రథమ సురతంబు నీలభూ । పతి గరంచె॥ 138

వ॥ ఇవ్విధంబున సమరతిఁ గావించి నప్పు డప్పుసుపుం బోటిమిన్న మున్నెరికంబున నన్నీలాద్రిరాజపుంగవుపై లంఖించి హుంకరించి జంకించుకయు లేక సంకోచంబు మాని "ఇంక నా చేతం జిక్కితి వెక్కడికిం బోయెదవు? నిలునిలు, నా యుపరతి చమత్కారంబు తోరంబుగాఁ జూపెదఁ బరాకుగాకు, రాకొమారా! మాటాడక నా కేమి మెప్పులిప్పు డిచ్చెదవో మది నెంచుకొమ్ము" అని చెక్కిలి నొక్కి యక్కునం గ్రక్కునం దన లంబమానపీన స్తనంబులు గదియించి ననుదొడలఁ గుదియించి వదలని మదంబున ముదంబునం దన మదన సదనంబున నతని మేహనంబును నమోఘంబుగాఁ దగిలించుకొని ముమ్మరమ్ముగా దొమ్మరికొమ్మ గడ గడసియాడు చందంబున సంభ్రమించుచు లాగివైచు చందంబున నొత్తుచు మేను మేన హత్తింపుచుం దత్తరింపకఁ గొంచెపడకఁ దిట్టతనంబుఁ దెచ్చుకొని విచ్చలవిడి ముచ్చట లెల్లం దీరఁ జనుమిట్టల గట్టిగ బిగఁబట్టి యిట్టట్టు బెసంగకఁ ద్రుడంబడక గుట్టుచెడకఁ జేతులు పట్టువిడక నెదురు దట్టింపు మని చేయి మార్పు మని, యడుగు తప్పె నని మించఁ బలుకుచుం గులుకుచుం గోడె పాయంపు నాడెంపు సాలెవాఁడు ఘుఘుకు ఘుఘుకు మన బలక చులుక గ దాటించు వాటంబున నోటువడక నీటు జూపుచు, బరిభ్రమణ వేగంబునం గరపాదభూషణ విశేషంబులు ఘల్లుఘల్లు మని భీషణంబుగ ఘోషింపన వ్వారయోషాలలామంబు పెదవి పెదవిం గదియం దనసిదుద వాడి మొన పంటం బట్టి పీల్చుచు చిత్రికుత్రవెంట్రుకల తొత్రకొప్పు వీడి యక్కటి ప్రదేశంబున నటియింపు గుండలంబులు గండతలంబునం దాండవింప గోరిదకంప సొంపునం బెంపారు కంపుమేనుల ననూనంబుగా గ్రమ్మ ముమ్మరింపు జెమ్మటసోన లతని దుర్భరతర సంవృథమాన దేహా శాల్మలీద్రుమంబు నందు దిగజారి వీరుల సివం బెత్తిన లాగున నూగులాడు చుండం గని యా ప్రజాపతి సేద దీర్చుకొని క్రమ్మఱ నమ్మరుద్ధురంబున నెదిరించి వాఁదని చలమ్ము హెచ్చ బెచ్చు పెరుగు మచ్చరంబున సమదమ్ముగ నదుముకొనిన నదియు వదలక పదరుచు

గుది గొన్న తమకంబునం దలంకక నెదురుదాఁక ఢాఁక నిద్దఱుం దద్దయు
సంభ్రమంబును జలంబును జయకాంక్షయు మనంబునం బెనంగొన
నగలంబుగ నిగుచు వెనుకకుం దగుచు ముగ్గరించుచు బగెలు సెప్పు
కొనుచు జెండు చెండుగ బండబడంగ దాకులాడు నెడ న చ్చంద్ర
రేఖ బవిటజనసంయోగ జనితచాతుర్య కళాధుర్య కావున ముగ్గ
వేసి యోటువడం జేయ సమకట్టిన నాడిట్టిమట్టిజేఁడును బహుగణి
కా విలాసినీదాసికాసంభోగ సంభృతనైపుణీగుణ గణ్యుండు గావున
వెరుదీయక ననుదొడలం బాని నడుము బిగించి మూఁ జోఁకుచు
దెబ్బకు దెబ్బకు మను చప్పుడు లుప్పతిల్ల బిటబిటు సేతల నట్టుకొని
గుట్టువదలక పట్టువట్టి సూటి దప్పకుండ గండుమీఁటి మూఁర్కొన్న
మహిషంబుల డంబున, జిత్తకుక్కలవిధంబున, చీంబోతుల భాతి,
మాలమాసటీడ్లం బోలె, మూ జాలంబుల కైవడి మేకపు పెను
బాముల చందంబున, మదించిన కోడిపుంజులమాడ్కి, లకుముకుల
లాగున, గొఱ్ఱెపొట్టేళ్ళ భాతి, గుంటుక దోలులీల, కొత్త వేసిన
కైవడి, చిట్టాముదము గుమ్మ నేర్పున గొంకుజంకు లేక,
సమరతి యుపరతి బంధంబులం దేల జిలజిల మరుజలంబును జాలు
కొని తదీయశయ్యాతలంబున బడి వెల్లివిరిసి సెలయేరులై పాఱ
మహామైథునసంకల్పసంభోగక్రీడావినోదంబులు సూపి యలసి సొలసి
తొడల తొడలును, బాహువుల బాహువులును, మోవిని మోవియు,
మొగంబున మొగంబును, పదంబుల పదంబును, నురంబున నురం
బును, భగంబునే లింగంబును, గదియ గౌఁగలించుకొని దీర్ఘనిద్రా
సమాయుక్తనేత్రులై పడియుండి రనంతరంబున. 139

క॥ తమ్ముల జక్కమ్ముల నధి
కమ్ముగ బాధించు రాజు । కాంతి దొరగి వే
గమ్మున గ్రుంకెన్ దద్గతి
గ్రుమ్మరు నీలాద్రి రాజు । గ్రుంకక యున్నే॥ 140

క॥ అల నీలాద్రిమహీశ్వరు
డెలమిని జంద్రిని రమించి । యెంతయు దేజో

బలహీను డగుట దెలుపన్
దెలుపు వాడమి నట్లు తూర్పు ♦ తెలతెలవా ఱెన్॥ 141

క॥ ఇనవంశసంభవుం డై
ఘనసన్మార్గంబు దొరగి ♦ కాముకుడౌ నీ
లన్నపతి గా దన గినుకన్
జనుదెంచె ననంగ నపుడు ♦ సవితృడు దోచెన్॥ 142

తే॥ గీ॥ అంత జింతలపాటి నీ । లాద్రిరాజు
మొగము వెల వెల బోవంగ । నిగుడి లేచె
చంద్రరేఖయు ముఖకాంతి । సడలి కనుల
నుసుమి కొంచును మేల్కాంచి । ముసలుచుండె॥ 143

వ॥ అత్తరి నా రాజోత్తముండు దానిం గూర్చి యిట్లనియె. 144

క॥ నావంటి రసికు డెందము
గేవలముగ గరగ జేసి । కేరుచు, మిగులన్
భావభవకేళి దాసుని
గావించితి, నీకు సాటి । గారే సానుల్॥ 145

క॥ నీ మొగము నీ త్రికోణము
నీ మెఱుగుం గన్నుదోయి । నీ నునుదొడలున్
నీ మోవి నీ కుచంబులు
నా మది నిక మఱువ జాల । నమ్ముము బాలా 146

క॥ సొమ్ములు చీరలును వరాల్
నమ్మతమున నీకు నిత్తు । సత్యం, బిక నా
సొమ్మయి యుండుము విట సం
ఘమ్ములతో జెలిమి మాని । కలికీ! యెపుడున్॥ 147

ఆ॥ వె॥ సానిదాననంచు । బూని లోలో వెచ్చ
కాండ్ర గూడ నేను । గాంచినపుడె
చన్ను ముక్కు యోని । నున్న గ్రొల్లియు జిత్తి
కొప్పు గోసి వెళ్ళ । గొట్టువాడ॥ 148

క॥ రాయవరంబున నీ క
త్త్యాయత గేహంబు గట్టి ♦ యం దుంచెద, నీ
వే యెడకు బోక యుండుము,
నీ యండనె యుండువాఁడ ♦ నే నచ్చోటన్॥ 149

తే॥ గీ॥ నావుడు న ద్దిట్టు లనియెను ♦ దేవ! నాకు
నీవు దయ దండ జిక్కట ♦ కేవలముగ
సకల సామ్రాజ్య మిచ్చుటె, ♦ సంశయంబు
లేదు, నీదాననై యుందు ♦ మోదముననుచు॥ 150

క॥ నీకంటె లోని చుట్టము
నా కిచ్చెడువాఁడు గలఁడె? ♦ నానాగతులన్
జేకొని కాపాడుము సుగు
ణాకర! యెవ్వరిని జేరి ♦ నరుగక యుందున్॥ 151

వ॥ అంత నంతకుమున్నె గోతియొద్ద నక్క చందంబున ద్వార
బంధమ్ముకడ గాచుకొనియున్న వాఁడు గావున వేంకట సోమయాజి
యి దంతయు నాలకించి పక్కన లోనికిం బ్రవేశించి యిట్లనియె

క॥ ఇఁకు వినుము చంద్రరేఖా!
భషకమువలె నిన్ను జేత ♦ బట్టి, యెవనిన్
విషయింప నీయ గట్టిగ
మృష గాదని పలికె మిగుల ♦ బ్రేమ దలిర్పరన్॥ 152

వ॥ అయ్యవసరంబున,

సీ॥ ప్రాతపుట్టము గట్టి ♦ పూత చెందిర వెట్టి
పాతచెప్పులు మెట్టి ♦ చేత గట్టి
కోలసోలుచు బూని ♦ చాలమద్యం బాని
ప్రేలుకొంచును, గూను ♦ గ్రాల, యోని
పుళ్లు కీగలు వ్రాల ♦ జండ్లు బొడ్డున దూల,
గండ్లు పుసులు గార, ♦ రొండ్లు వ్రేల,
నోర దేగు గాఱ ♦ యూర బేరము మీఱ,
సార్థై పయ్యెద జాఱి ♦ యోర జేర,

గీ॥ దారి నెమకుచు బడబడ ♦ దగ్గుకొనుచు
నపుడు వేంకటసాని నీ ♦ లాద్రిరాజు
గొల్లెనకు నాతులటుపాయఁ ♦ గొనుచు లోని
కరిగి చేయెత్తి మ్రొక్కి యి ♦ ట్లనుచుఁబలికె॥ 155

క॥ నీ బానిసతొత్తిది; దయ
చే బాసల నిచ్చు చాలఁ ♦ జేపట్టు, మఱికన్
గాబాగూబిగఁ జేయక
నీ బంతిని గూడు గుడుపు ♦ నీలాద్రినృపా! 156

వ॥ అనిన నతం డత్యంత సంతోషస్వాంతుండై యట్ల చేసెద
నని దానికిం బీతాంబరాదికంబు నొసంగి చంద్రిమె లోకంబుగా
మెలంగుచుండె 157

సీ॥ రతిఁ జేసి యలసిన ♦ ధృతి దాని మన్మథా
గార ద్రవం బెల్లఁ ♦ గడిగి తుడుచు,
నాఁకుఁ జుట్టి యొసంగి ♦ నది తమ్మలము సేయఁ
దమ్మ గైకొని నోరఁ ♦ గ్రమ్మి నములు
నది మదిర గొనంగ ♦ నది మంచిదే యని
తచ్ఛేషహాల మో ♦ దమున ద్రావు
నిదురించు తఱి దాని ♦ పదములుఁ దొడలు త్రి
కోణంబు సుఖముగా ♦ గ్రుద్ది పిసుకు

గీ॥ మెల్లనే దాని మంచము - నల్లిజంపు,
లావుగుబ్బల గంద మఱ లంది, నిదుద

క్రొమ్ముడిని పూవుటెత్తులఁ • గూర్చు, వలపు
గులుక నీలాద్రిభూపాల । మలహరుండు 158

కం॥ ఇల్లెలుగక ప ల్లెలుగక
యెల్లధనము దాని కిచ్చి • యెగ్గును సిగ్గున్
జెల్లఁగఁ దత్పాద ద్వయ
పల్లవముల దండ మురిసి • పడి కా పుండెన్॥ 159

తే॥ గీ॥ పుడమిపై గూడదలంచెకు • బుద్ధవేడ్క
కాడఁనెను మాట చంద్రరే ఖకును నీ
ధరణివరునకుఁ జెల్లెను • దత్కథా వి
ధాన మెత్తిఁగించితిని నీకుఁ । దథ్యముగను॥ 160

తే॥ గీ॥ అనుచుఁ దంబళ వీరభ • ద్రార్యమణికి
నంబి నరసింహుఁ డతులితా • నంద హృదయ
కములుఁడై చెప్పి యంతట • సముచితగతి
నతని వీడ్కొని చన దేవ • తార్చనకును॥ 161

కం॥ వాచాగోచరముగ భువి
నాచంద్రార్కంబు గాఁగ • హాస్యరసముచే
నా చంద్రరేఖ కథయును
నీ చరితయుఁ జెప్పినాఁడ • నీలనృపాలా॥ 162

కం॥ ఈ కృతికి సమముగాఁ గృతి
నే కవులును జెప్పఁజాల, • రిది బిరుదము; భూ
లోకము రాజుల లోపల
నీకు దొరకె హాస్యలీల • నీలనృపాలా॥ 16

చ॥ ధరణియు మేఘమార్గమును ♦ తారలుఁ దామరసాప్తచంద్రది
క్కరటిగిరీంద్ర శేషఫణి ♦ కంధికిటీశ్వర కూర్మనాయకుల్
స్థిరముగ నెంతకాలము వ ♦ సింతురు, తత్క్రియు నీ ప్రబంధము
ర్వర సరసోత్తముల్ కవులు । వర్ణన సేయఁగ నుండుఁగావుతన్!

కం॥ చేటీవధూటికాకుచ
కోటీసంలబ్ధవిపుల । కోమల పంకో
త్పాటనకరఖరనఖర! ని
శాటోపమ ఘోరరూప! । యార్యమరూపా॥ 165

స్రగ్విణి॥ రాచిరాజాన్వయా! రామదావానలా!
యాచకస్తోక మేఘౌఘఝుంఝానిలా!
నీచవారాంగనా నిత్యరత్యాదరా!
పాచకాధార! నిర్భాగ్యదామోదరా॥ 166

— గద్యము —

ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధసరసకవితా
విచిత్ర సలలితా స్థంబసూత్ర కౌండిన్యసగోత్ర కూచిమంచి కుల
పవిత్ర గంగనామాత్యపుత్త్రి మానితా నూనసమాన నానా
విధరంగత్రిలింగదేశ భాషావిశేష భూషితా శేషకవితావిలా
సభాసురాఖర్వసర్వలక్షణసారసంగ్రహోద్దామ శుద్ధాం
ధ్ర రామాయణ ప్రముఖబహుళ ప్రబంధ నిబంధన
బంధుర విధాన నవీనశబ్ద శాసన బిరుదాభిరామ
తిమ్మకవి సార్వభౌమ సహోదర గురుయశో
మేదుర వివిధవిద్వజ్జనవిధేయ జగన్నాథ
నామధేయప్రణీతంబైనచంద్రరేఖా
విలాపంబను హాస్యరస ప్రబంధ
రాజంబునం తృతీయా
శ్వాసంబు
సంపూర్ణము.

—o—